నేడు సింగూరు నుంచి నీటి విడుదల

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో పంటల సాగుకు సింగూరు ప్రాజెక్టు నుంచి 0.35 టీఎంసీల నీళ్లను గురువారం ఘనపూర్ ఆనకట్టకు విడుదల చేయనున్నామని నీటి పారుదల శాఖ ఈఈ ఏసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఘనపూర్ ఆనకట్ట పరిధిలోని మహబూబ్ నహర్, ఫతేనహర్ కాలువలకు ఈనెల 8న ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి నీటిని విడుదల చేస్తారని పేర్కొన్నారు.

ఈనాడు మెదక్
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు..
సదవకాశం



- నీట్, జేఈఈలకు ఉచిత శిక్షణ
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహణ
- రెండు నెలల పాటు తరగతులు



మెదక్, న్యూస్‌టుడే

ఇంటర్మీడియట్ తరువాత ఉన్నత చదువులు చదవాలంటే పోటీ పరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణులవడం కష్టమైన పనే. ప్రత్యేక తర్ఫీదు పొందితే గానీ నెగ్గనంత పోటీ నెలకొంది. ఆర్థికంగా ఉన్నవారి పిల్లలు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాల్లో ఇంటర్ చదువుతున్నారు. వాటిల్లో విద్యాసంవత్సరం ఆరంభం నుంచే ఇంటర్మీడియట్ తరువాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల విద్యార్థులే ఎక్కువ శాతం మంది నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులు కుటుంబ పరిస్థితుల కారణంగా శిక్షణ పొందలేకపోవడంతో ఆయా ప్రవేశ పరీక్షల్లో రాణించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్, జేఈఈకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

మార్చి 19 నుంచి...

పాత జిల్లాల ప్రాతిపదికన, ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో తరగతులు నిర్వహించనున్నారు. హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించనుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా విద్యార్థులకు ఆయా ప్రవేశ పరీక్షలపై శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మార్చి 15వ తేదీతో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ముగియనుండగా 19వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. రెండు నెలల పాటు తరగతులు కొనసాగుతాయి. ప్రథమ, ద్వితీయ మిగతా 7లో..

విద్యుత్తు సమస్యలను పరిష్కరించకపోతే..
నేనే తీగలను వేయిస్తా



ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'ఏడాదిన్నర నుంచి ఓపిక పట్టా... మరో నెలరోజుల తర్వాత సమీక్ష నిర్వహిస్తా.. ఆలోపు పనులు పూర్తి చేయకపోతే మెదక్ పట్టణంలోని కాలనీలకు వెళ్లి.. తాను అక్కడే నిలబడి విద్యుత్తు తీగలను వేయిస్తా..' అని ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్తు సమస్యలపై ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను మార్చాలని, పాతకండక్టర్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, ఆయా ప్రాంతాల్లో తీగలు వేలాడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే తనకు ఫోన్ చేయాలని ఆమె కౌన్సిలర్లకు సూచించారు. ఏఈలు సరిగ్గా పని చేయడం లేదని, తీరు మెరుగుపరుచుకోవాలంటూ చురకలంటించారు. పట్టణంలో మూడో తీగ లేక పగలు కూడా వీధిదీపాలు వెలుగుతున్నాయని పురపాలిక అధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్ ఉపసభాపతి దృష్టికి తీసుకువచ్చారు. తీగ వేయడంలో నిర్లక్ష్యం ఎందుకంటూ ఉపసభాపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈ వెంకటరత్నం స్పందిస్తూ 1 నుంచి 12వ వార్డు వరకు 268 స్తంభాలకు మూడో తీగ వేశామని వివరించారు. ఇంకా 70 స్తంభాలకు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణ శివారు పిల్లికొట్టాలలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. వాటికి విద్యుత్తు సౌకర్యం మిగతా 7లో..

అందుబాటులోకి అధునాతన వైద్యం!



సిద్ధమైన నూతన ఆస్పత్రి భవనం

- గజ్వేల్ ఆసుపత్రి.. వంద పడకలకు పెంపు
- ఇప్పటికే పూర్తయిన భవన నిర్మాణం

గజ్వేల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న గజ్వేల్‌లో నిరుపేదలకు అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. పట్టణంలో రూ.18.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆస్పత్రి భవన నిర్మాణ పనులు కొలిక్కి వస్తుండటంతో ప్రభుత్వం పడకల స్థాయిని పెంచింది. ఈ మేరకు బుధవారం వంద పడకల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటిదాకా 50 పడకలతో పాత భవనంలో ప్రాంతీయ ఆస్పత్రి కొనసాగుతోన్న విషయం తెల్సిందే. 3 లక్షలకుపైగా జనాభా కలిగిన గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా కార్పొరేట్ తరహాలో వైద్యసేవలందించేందుకు పెద్దాస్పత్రి లేకపోవటంతో పేదలు ఆర్థికభారాన్ని భరిస్తూ ప్రైవేటు దవాఖానాలకు మిగతా 7లో..



కనీస వసతులు లేని 101 సత్రాలు

అసౌకర్య 'గిరి'..!

- కనీస వసతులు కరవు
- అటకెక్కిన బృహత్ ప్రణాళిక
- భక్తజనం గగ్గోలు
- నాచగిరీశుడి చెంతన పరిస్థితి



అధ్వానంగా మురుగు పారుదల వ్యవస్థ

న్యూస్‌టుడే, వర్గల్

తెలంగాణ రాష్ట్రంలో రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి.. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అన్న భక్తుల నమ్మకం.. స్వయంభువుగా భాసిల్లుతున్న నాచగిరి క్షేత్రానికి నిత్యం వందలాదిగా భక్తులు వస్తుంటారు. ఇక్కడ సహాయ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణ.. ఏడాదికి రూ.కోటిన్నరకుపైగా ఆదాయం.. 66 ఎకరాల మాన్యం కల్గి ఉన్నా కొన్నేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని భక్తులు వాపోతున్నారు. వర్గల్ మండలంలోని నాచారం గుట్ట.. నాచగిరి క్షేత్రంగా పేరుగాంచింది. జంటనగరాలకు అత్యంత సమీపంలో ఉండటంతో నిత్యం భక్తుల తాకిడి అధికంగా వుంటుంది. ప్రత్యేక రోజులలో వేలల్లో భక్తులు వస్తుంటారు. ఎంతో భక్తిభావంతో వచ్చే వారికి ఇక్కడ అడుగడుగునా సమస్యలు వేధిస్తున్నాయి. ఆదాయంపై దృష్టి సారించే నిర్వాహకులు తగిన సదుపాయాలు కల్పించి సేవలందించాలన్న ధ్యాస ఉండటం లేదని భక్తులు, స్థానికులు వాపోతున్నారు. నూతన ధర్మకర్తల మండలి వచ్చిన తర్వాత క్షేత్రాన్ని ప్రగతిబాట పట్టించడానికి రూపొందిస్తున్న బృహత్ ప్రణాళిక పనులు నిల్చిపోవటంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.

సమస్యల వలయంలో..

- భక్తులకు తగిన సత్రాలు, అతిథిగృహాలు అందుబాటులో లేకపోవటం ప్రధాన మిగతా 7లో..

రైల్వే గేట్ల వద్ద జరభద్రం

కంకర, గుంతలతో ప్రమాదకరం



పడాలపల్లి రైల్వేగేటు వద్ద కంకరతో ప్రమాదకరంగా ఇలా..

న్యూస్‌టుడే, తూప్రాన్, వెల్దుర్తి

వెల్దుర్తి మండలం బొమ్మారం రైల్వే గేటు వద్ద రహదారికి మరమ్మతులు చేసేందుకు తీసిన గుంతల్ని రైల్వే సిబ్బంది పూడ్చలేదు. దీంతో ఇటీవల అటుగా వెళ్తున్న లారీ కంకరలో దిగబడి సరిగ్గా రైలు పట్టాలపై ఆగిపోయింది. గేటుమేన్ వెంటనే స్పందించడం, ఆ సమయంలో రైళ్ల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

- ప్రధాన రహదారులపై ఉన్న రైల్వేగేట్ల వద్ద ప్రమాదం పొంచి ఉంది. వాహనాల రాకపోకలతో రహదారులు పూర్తిగా గుంతలమయం కావడంతో పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి. గుంతలు పడిన రహదారుల మరమ్మతులకు రైల్వే అధికారులు చొరవ తీసుకోకపోవడంతో చాలాకాలంగా అలాగే వాహన రాకపోకలు సాగుతున్నాయి. మెదక్ జిల్లాలోని పలు రైల్వే గేట్ల వద్ద ఈ పరిస్థితి ఉండటం వాహనదారుల్లో ఆందోళన పెంచుతోంది.

జిల్లాలోని మనోహరాబాద్, తూప్రాన్, చేగుంట, రామాయంపేట మండలాల పరిధిలో ప్రధాన రహదారులపై సుమారు 20 వరకు రైల్వే గేట్లు ఉన్నాయి. వీటిలో చాలా చోట్ల రైలు పట్టాలు దాటే ప్రదేశంలో రహదారులు ధ్వంసమయ్యాయి. రామాయంపేట మండలం అక్కన్నపేట, చేగుంట మండలం చేగుంట, రామాంతపూర్‌తో పాటు కొన్నిచోట్ల మాత్రం ప్రమాదకరంగా ఉన్నవాటిని గుర్తించి మరమ్మతులు చేపట్టారు. మనోహరాబాద్ మండలం కూచారం, పాలట, తూప్రాన్ మండలం పడాలపల్లి, వెల్దుర్తి మండలం బొమ్మారం, శ్రీనివాసనగర్‌తో పాటు పలు గ్రామాల్లో రైలుపట్టాల సమీపంలో గుంతలు పడి ప్రమాదపు ఘంటికలు మోగిస్తున్నాయి. చిన్న గ్రామాలకు రాకపోకలు సాగించే గేట్ల వద్ద రైల్వే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గుంతల కారణంగా పట్టాలపై వాహనాలు ఆగిపోతే వాహనదారులతో పాటు రైళ్లకు సైతం పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే అధికారులు తక్షణమే స్పందించి గేట్ల వద్ద గుంతలు లేకుండా సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. అసలే భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో పట్టాలు దాటే సమయంలో ఇవి కుండిపోయి అక్కడే నిలిచిపోయే అవకాశం ఉంది.



బొమ్మారం రైల్వేగేటు వద్ద నిలిచిపోయిన లారీ(పాతచిత్రం)


ఆరు నెలలుగా ఇబ్బంది

- వెంకట్‌గౌడ్, బ్రాహ్మణపల్లి సర్పంచి



బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధి పడాలపల్లి రైల్వేగేటు వద్ద రహదారి మరమ్మతుల కోసం గుంతలు తీసి ఆరు నెలలైంది. కంకర పోసి వదిలేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కంకరను సమాంతరంగా చేసి బీటీ వేయకపోవడంతో వాహనాలు ఇరుక్కుపోతున్నాయి.

పాలనాధికారి బదిలీ నిలిపివేతకు కాంగ్రెస్ డిమాండ్



మెదక్‌లో మాట్లాడుతున్న నాయకులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదిహేను నెలల కాలంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజాభిమానం చూరగొన్న పాలనాధికారి భారతి హొళికెరి బదిలీని ఆపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మెదక్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ భట్టి జగపతి, జిల్లా అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌లు మాట్లాడుతూ.. ఆమె బదిలీ వెనుక అధికార పార్టీ నాయకుల కుట్ర ఉందని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా కలెక్టరేట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పాలనాధికారి గుర్తించారని, ఈ నేపథ్యంలో స్వార్థ రాజకీయాలతో ఆమెను బదిలీ చేశారన్నారు. పాలనాధికారి బదిలీతో జిల్లా అభివృద్ధి కుంటు పడుతుందని, ఆమె స్థానంలో కొత్తవారిని నియమించక ఇన్‌ఛార్జిని నియమించడం మెదక్ జిల్లా ప్రజలను అవమాన పర్చడమేనని అన్నారు. సమావేశంలో నాయకులు హఫీజుద్దీన్, చంద్రమోహన్ గౌడ్, మిర్జా అలీ బేగ్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన



జేసీకి వినతిపత్రం ఇస్తున్న బాధ్యులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, అందుకు అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి నర్సింలు, బాధ్యులు బిక్షపతి, ఎర్రలింగం మాట్లాడుతూ వర్గీకరణకు 24 ఏళ్లుగా ఉద్యమిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేస్తే సరిపోదని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జేసీ నగేశ్‌కు వినతిపత్రం అందజేశారు.

తక్కువ బరువుతో శిశువు జననం

ఎస్ఎన్‌సీయూలో ప్రత్యేక చికిత్స



శిశువుకు చికిత్స అందిస్తున్న వైద్యులు

సిద్దిపేట టౌన్: పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో(ఎంసీహెచ్) తక్కువ బరువు కలిగిన శిశువు జన్మించింది. వివరాల్లోకి వెళితే.. దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన మమత ఏడు నెలల గర్భిణి. నొప్పులు తీవ్రమవడంతో మంగళవారం వైద్యురాలు అరుణ, స్టాఫ్‌నర్సు అరుంధతి సాధారణ ప్రసవం చేశారు. 1.3 కిలోల బరువున్న ఆడ శిశువు పుట్టింది. అప్పుడే పుట్టిన శిశువు సాధారణ బరువు 2.5 కిలోలపైన ఉండాలి. నెలలు నిండక ముందే ప్రసవం జరగడంతో తక్కువ బరువుతో జన్మించింది. ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ(ఎస్ఎన్‌సీయూ) కేంద్రం అందుబాటులో ఉండటంతో అందులో చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ విషయమై పిల్లల వైద్యులు రామస్వామి మాట్లాడుతూ నెలలు నిండకుండానే సాధారణ కాన్పు జరగడంతో తక్కువ బరువుతో శిశువు పుట్టిందన్నారు. పాప ఉమ్మనీరు మింగిందని, చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

కట్నం వేధింపులు: భర్త, అత్తపై కేసు

కౌడిపల్లి, న్యూస్‌టుడే: కట్నం వేధింపులకు పాల్పడిన ఘటనలో భర్త, అత్తపై కేసు నమోదు చేసిన ఘటన బుధవారం జరిగింది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. మండల పరిధి తునికి జగ్యా తండాకు చెందిన ధనావత్ అనితకు శివ్వంపేట మండలం తాళ్లపల్లిగడ్డ తండాకు చెందిన సంతోష్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నం సరిపోలేదని రూ.50 వేలు తీసుకు రావాలని సంతోష్ భార్య అనితను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేయడం ప్రారంభించాడు. అంతటితో ఊరుకోక నెలరోజుల క్రితం ఇదే విషయమై ఆమెను పుట్టింటికి పంపాడు. కొన్నాళ్లు వేచి చూసిన భార్య చివరకు బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త సంతోష్, అత్త బబ్లీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ నిజాయతీ

రామాయంపేట, న్యూస్‌టుడే: తనకు దొరికిన నగదుతో కూడిన పర్సును సంబంధిత వ్యక్తికి ఇవ్వాలని ఎస్ఐకి ఇచ్చి నిజాయతీని చాటుకున్నాడు పోలీస్ కానిస్టేబుల్. రామాయంపేట ఎస్ఐ వాహన డ్రైవరుగా పనిచేస్తున్న కుతుబుద్దీన్ (హజ్జు)కు బుధవారం స్థానిక ఎస్బీఐ ఎదుట పర్సు దొరికింది. అందులో రూ.13 వేలు వరకు నగదు ఉంది. వెంటనే విషయాన్ని ఎస్ఐ నాగార్జున గౌడ్‌కు వివరించి బాధితుడికి అందజేయాలని కోరారు. పర్సు, అందులోని నగదును బ్యాంకు సిబ్బందికి అప్పగించామని, సరైన ఆధారాలతో వస్తే వాటిని చేజార్చుకున్న వ్యక్తికి ఇస్తామని ఎస్ఐ తెలిపారు.

స్వగ్రామానికి వలసజీవి మృతదేహం



శవపేటిక వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

బెజ్జంకి, న్యూస్‌టుడే: చీలాపూర్ గ్రామానికి చెందిన కొసిని మల్లయ్య అలియాస్ గాండ్ల మల్లయ్య(50) గత నెల 27న దుబాయిలో గుండెపోటుతో మృతిచెందారు. ఉన్న ఊళ్లో ఉపాధి కరవై 11 ఏళ్ల క్రితం మల్లయ్య గల్ఫ్ బాట పట్టారు. ఇద్దరు కూతుళ్లు ఉండగా కొన్నేళ్ల క్రితమే వివాహం చేశారు. పేద కుటుంబం దానికి తోడు అప్పులు కూడా పెరగడంతో గత సంవత్సరం మరలా వెళ్లారు. అక్కడ కూలి పని చేస్తున్నారు. గత నెల గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. బుధవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. పెద్దకూతురు పద్మ భర్త సంవత్సరం క్రితం మృతిచెందగా ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి వద్దే ఉంటోంది. పద్మ చితికి నిప్పటించారు. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నకిలీ ఎరువుల గుట్టురట్టు

పోలీసుల అదుపులో అగంతకులు



మిన్‌పూర్‌లో నకిలీ ఎరువును పరిశీలిస్తున్న అధికారులు

పాపన్నపేట, న్యూస్‌టుడే: రబీ సీజను ప్రారంభమైందో లేదో అపుడే నకిలీ ఎరువులు ప్రవేశించాయి. గ్రామీణ ప్రాంతాల్లో అమాయక రైతులను మోసం చేసేందుకు ముఠాలు రంగ ప్రవేశం చేశాయి. మండలంలోని మిన్‌పూర్ గ్రామానికి కొద్ది రోజుల క్రితం కొందరు అగంతకులు ఎరువులను విక్రయానికి తీసుకురాగా గ్రామానికి చెందిన మల్లయ్య, హన్మంతు, సాయిలు, లక్ష్మయ్యలు కొనుగోలు చేశారు. ఆ ఎరువులను పొలంలో చల్లగా కరగక పోవడంతో రైతులకు అనుమానం వచ్చింది. ఎరువులు విక్రయించిన వ్యక్తులు బుధవారం గ్రామంలోకి మళ్లీ రావడంతో గ్రామస్థులు వారిని నిలదీసి వ్యవసాయాధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి ప్రతాప్, మండల వ్యవసాయ విస్తరణాధికారులు నెలవంక, ప్రశాంత్, ఏఎస్ఐ నర్సింలు గ్రామానికి చేరుకున్నారు. అగంతకులు విక్రయించిన ఎరువులు నకిలీవని గుర్తించారు. అందులో విరాట్ పేరుతో ఉన్న 50 కిలోల ఎరువుల బస్తాను రూ.990లకు, థండర్ పేరిట ఉన్న గులికల బస్తాను రూ.890 చొప్పున విక్రయించినట్లు రైతులు ఆరోపించారు. వ్యవసాయాధికారి పంచనామా నిర్వహించి వాటిని పోలీసులకు అప్పగించారు. నకిలీ ఎరువులు అమ్మిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సంబంధిత ఎరువుల సంస్థ ప్రతినిధులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపారు.



స్వాధీనం చేసుకున్న ఎరువుల బస్తా

సాంకేతికతతో అవకతవకలకు అడ్డుకట్ట

గ్రామైక్య సంఘాలకు ట్యాబ్, బయో మెట్రిక్ పరికరాలు ● ఇకపై ఎస్‌హెచ్‌జీలకు రుణాల మంజూరులో పారదర్శకత

న్యూస్‌టుడే, మెదక్, రామాయంపేట

సాంకేతిక పరిజ్ఞానం క్రమంగా అన్ని విభాగాలు, అన్ని స్థాయిలకు విస్తరిస్తోంది. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేసేందుకు, అక్రమాలు, అవకతవకలను నిరోధించేందుకు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్ అనుసంధానం, బయోమెట్రిక్ వంటి సాంకేతిక విధానాలను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఇప్పటికే పౌర సరఫరాల శాఖలో ఈ-పోస్ విధానం, ఆరోగ్య శాఖలో ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌లు, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సంక్షిప్త సందేశం పంపడం, ఎరువుల విక్రయాల్లో ఆధార్ అనుసంధానం ప్రవేశపెట్టగా ఈ క్రమంలో తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ)లకు రుణ పంపిణీలో అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామైక్య సంఘాలకు(వీఓ) బయో మెట్రిక్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు.



స్వయం సహాయక సంఘాల మహిళలు

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న సర్కారు వారి ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి పథకం ద్వారా చేయూత అందిస్తోంది. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు విరివిగా రుణాలు మంజూరు చేస్తూ స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందింపజేసేందుకు కృషి చేస్తోంది. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 13,346 స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జి)లు ఉన్నాయి. ఆయా గ్రూపుల్లో మొత్తం 1,60,152 మంది సభ్యులు ఉన్నారు. మెదక్ పురపాలక సంఘంలో 711 సంఘాలు ఉండగా 8,532 మంది సభ్యులు ఉన్నారు. 20-30 స్వయం సహాయక సంఘాలకు ఒకటి చొప్పున గ్రామైక్య సంఘాలు (వీఓ)లను ఏర్పాటు చేయగా, జిల్లావ్యాప్తంగా 545 వీఓలు ఉన్నాయి. స్త్రీనిధి ద్వారా ప్రతి ఏటా కోట్లాది రూపాయల రుణాలు మంజూరు చేస్తుండటంతో సంఘాల్లో సభ్యులుగా ఉన్న వేలాది మంది పేద మహిళలకు ప్రయోజనం చేకూరుతోంది. ఎస్‌హెచ్‌జీలకు అందజేసే రుణాల్లో జీవనోపాధుల పెంపుదలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చే కిరాణ దుకాణాల ఏర్పాటు, పచ్చళ్లు, మురుకుల తయారీ, టైలరింగ్ వంటి వాటికి విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నారు. గ్రామైక్య సంఘాల తీర్మానం మేరకు ఎస్‌హెచ్‌జీలో సభ్యులైన మహిళలకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తుండగా, పలుచోట్ల అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. ఒకరి పేరిట మరొకరు రుణాలు పొందుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో నిజంగా ఎవర్కైతే ఆర్థిక సాయం అవసరం ఉందో వారికి మాత్రమే రుణం మంజూరు చేసేలా పథకం అమలులో మార్పులు చేయనున్నారు. ఇందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకు వస్తున్నారు. రుణాల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పంపిణీ చేసేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకు గ్రామైక్య సంఘాలకు ట్యాబ్‌లు, బయో మెట్రిక్, ఐరిస్ నమోదు పరికరాలు సమకూర్చనున్నారు. సంబంధిత గ్రామైక్య సంఘం అధ్యక్ష, కార్యదర్శుల కనుబొమలు (ఐరిస్) నమోదు చేస్తేనే సంబంధిత వెబ్‌సైట్ లాగిన్ అయ్యే విధానం అమలులోకి రానుంది. అలాగే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలందరి ఆధార్ సంఖ్యలు అనుసంధానించారు. ఇకపై రుణం అవసరమైన సభ్యురాలు తప్పనిసరిగా ఐరిస్ నమోదు చేసి, వేలిముద్ర వేస్తేనే రుణం పొందేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల ఒకరి పేరిట మరొకరు రుణం పొందడానికి వీలుకాదు. జిల్లాలో మొత్తం 545 గ్రామైక్య సంఘాలు ఉండగా ప్రయోగాత్మకంగా బయో మెట్రిక్ విధానం అమలుకు రామాయంపేట మండలం అక్కన్నపేట, దామరచెరువు వీఓలను ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయా వీఓల అధ్యక్ష, కార్యదర్శులకు ఇటీవల హైదరాబాద్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. త్వరలో ఈ విధానం అమలులోకి రానుండగా, దశలవారీగా అన్ని వీఓలకు బయోమెట్రిక్ పరికరాలు సరఫరా చేసేలా సంబంధిత అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు.



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెబుతున్న టీఎన్జీవో ప్రతినిధులు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

సిద్దిపేట టౌన్: నూతన సంవత్సరం పురస్కరించుకొని జిల్లా పాలనాధికారి వెంకటరామరెడ్డిని టీఎన్జీవో సిద్దిపేట గ్రామీణ శాఖ ప్రతినిధులు బుధవారం కలిశారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు అశ్వాక్, ప్రతినిధులు ప్రవీణ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ ప్రతినిధులు నాగజ్యోతి, కృష్ణ, జనార్ధన్, కనకయ్య తదితరులు ఉన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి



దృశ్య సమీక్షలో మాట్లాడుతున్న పీడీ, డీపీవో

సిద్దిపేట టౌన్: నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని డీపీవో సురేశ్‌బాబు, డీఆర్డీవో స్వామిగౌడ్ సూచించారు. సిద్దిపేటలోని కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలు, వివిధ విభాగాల అధికారులతో బుధవారం దృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన కీలక అంశాలపై సమీక్షించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంతమంది కూలీలకు పని కల్పించారు, ఎంత బడ్జెట్ వినియోగమైందన్న విషయాలపై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న మస్టర్‌లను 15 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. హరితహారంలో నాటిన మొక్కలను ఎంతశాతం జియోట్యాగింగ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ఇంకుడుగుంతల నిర్మాణన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, నిర్దేశిత లక్ష్యం మేరకు ఈ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామసభలు పక్కాగా నిర్వహించాలన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలపై చర్చ చేపట్టారు.

నిత్య జీవితంలో కీలకం దైనందిని

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: దైనందిని నిత్య జీవితంలో కీలకమైందని, రోజువారీ ప్రణాళిక రూపొందించుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని డీఈవో విజయలక్ష్మి అన్నారు. ఎస్టీయూ నూతన సంవత్సర దైనందినిని సిద్దిపేటలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిని జ్ఞాపకంగా మిగులుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు జైన సత్యం, ప్రధాన కార్యదర్శి రంగారావు, ప్రతినిధులు మహేందర్, మనోహర్, శ్రీనివాస్, లింగారెడ్డి, నాగభూషణం తదితరులు ఉన్నారు.

నేడు బ్రెయిలీ జయంతి

సిద్దిపేట టౌన్: సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తామని అంధుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందన్ తెలిపారు. జిల్లాలోని అంధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సావిత్రిబాయి స్ఫూర్తితో సాగుదాం: డీఈవో



అల్లీపూర్ కస్తూర్బా పాఠశాలలో పుష్పాంజలి అర్పిస్తున్న డీఈవో

అల్లీపూర్(చిన్నకోడూరు): సమాజాన్ని ప్రభావితం చేసిన సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో విద్యార్థినులు ముందుకు సాగాలని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధి అల్లీపూర్ కస్తూర్బా విద్యాలయంలో స్వేరోస్ ఇంటర్‌నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జ్యోతి వెలిగించిన అనంతరం డీఈవో, సంస్థ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మహనీయుల చరిత్ర తెలుసుకుని సమాజంలో మార్పునకు విద్యార్థులు శ్రీకారం చుట్టాలన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని సంకల్పబలంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోగలుగుతారన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్వేరోస్ సంస్థ ప్రతినిధులు సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న సమస్యలు, పలు స్ఫూర్తిదాయక విషయాలను విద్యార్థులకు వివరించారు. జయంతోత్సవాల సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను డీఈవో చేతులమీదుగా విద్యార్థినులకు అందించారు. కార్యక్రమంలో డీసీటీవో మహతి, పాఠశాల ఎస్వో శారద, సంస్థ ప్రతినిధులు జనార్దన్, నరేష్, సుధాకర్, గణేష్, శ్రవణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

లింగారెడ్డిపల్లి(సిద్దిపేట అర్బన్): సిద్దిపేట అర్బన్ మండలం లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను సాంఘిక శాస్త్రంపై ప్రశ్నించారు. వాటికి విద్యార్థులు సమాధానం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అమ్మినా.. కొన్నా రూ.లక్ష జరిమానా

● మద్య నిషేధంపై ఘనపూర్‌లో తీర్మానం



మద్యపాన నిషేధంపై గ్రామంలో ప్రదర్శన

ఘనపూర్ (తొగుట) న్యూస్‌టుడే: ఇకపై ఘనపూర్ గ్రామంలో మద్యం అమ్మినా, కొన్నా రూ.లక్ష జరిమానా విధించాలని తీర్మానించారు. బుధవారం తొగుట ఎస్ఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్థులు, యువకులు సమావేశమై ఈ మేరకు తీర్మానించారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన నిమిత్తం ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం మంచి పరిణామమని అన్నారు. సిద్దిపేట సీపీ శివకుమార్ ప్రోత్సాహంతో ఇప్పటికే మండలంలో ఎల్లారెడ్డిపేట, కాన్గల్, ఘనపూర్ గ్రామాల్లో మద్య నిషేధానికి నడుము బిగించామన్నారు. తొగుట పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో మద్యాన్ని నిషేధించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి అక్కమ స్వామి, వైస్ ఎంపీపీ ఎల్లారెడ్డి, గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఘనపూర్‌లో మద్యపాన నిషేధంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై రంగ కృష్ణ

పశువులకు బీమా తప్పనిసరి

పశు గణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఛైర్మన్ లక్ష్మారెడ్డి

మెదక్ కలెక్టరేట్: పశువులకు రైతులు తప్పనిసరిగా బీమా చేయించాలని ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 4,720 పశువులకు బీమా చేయించడం ద్వారా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. పాడిరైతులు గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని, పశువులను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో క్షీర విప్లవం సృష్టించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. గోపాలమిత్రల వేతనాల పెంపునకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఏడీ రాంజీ, వెంకటస్వామి, బక్కయ్య, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, పండరి యాదవ్ పాల్గొన్నారు.

13 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు మెదక్ మండల పశు వైద్యాధికారిణి ఉమ సూచించారు. బుధవారం మండలంలోని పేరూర్ గ్రామంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 362 పశువులకు టీకాలు వేశారు. ఈ నెల 13 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

మెదక్

పంచాయతీ భవనం నిర్మాణానికి తీర్మానం

హవేలి ఘనపూర్ న్యూస్‌టుడే: మండల కేంద్రం హవేలి ఘనపూర్, కొత్తపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. కొత్తపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, పంచాయతీకి నూతన భవనాన్ని నిర్మించాలని, బహిరంగ మల విసర్జనను నివారించాలని తీర్మానించారు. ఘనపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో పారిశుద్ధ్యం, గ్రామానికి తాగునీటి సరఫరాపై చర్చించారు. సర్పంచులు సునీత, సాయిలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న సునీత

తవ్వుకున్న వారికి తవ్వుకున్నంత..

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ● వ్యవసాయ క్షేత్రాలు, అటవీ ప్రాంతాలను వదలని అక్రమార్కులు

ఫోకస్

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అడ్డుకోవాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువుల కట్టు కాలువలు, వాగులు, వంకలు, వ్యవసాయ క్షేత్రాలు, అటవీ భూములు, ఒకటేమిటీ, ఎక్కడ పడితే అక్కడి నుంచి అక్రమార్కుల ఇసుక రవాణాను అడ్డు ఆపూ లేకుండా కొనసాగిస్తున్నారు. రాత్రి వేళల్లో సైతం తరలిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు శౌచాలయాలు, ఇళ్ల నిర్మించుకుంటున్న గ్రామీణులు ఇసుక కొరతతో పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ అంశంపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.


చందంపేట రక్షిత తాగునీటి సరఫరా పథకం బోరు వద్ద ఇసుక తవ్వకాలు

మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలోనే..

మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నా పట్టించుకునే వారు లేరు. రుద్రారం, చందంపేట గ్రామాల మధ్య ఈ దందాకు అడ్డు లేకుండా పోయింది. పెద్దచెరువు అలుగు నీళ్లు, సూరారం శివారులోని దిగువ చెరువుల్లోకి వెళ్లే వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారు. ఈ వాగు సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో సైతం బావుల తరహాలో గుంతలు తవ్వి ఇసుకను తీస్తున్నారు. వాగు పక్కన గ్రామంలోని రక్షిత నీటి పథకానికి, అవసరం సమయాల్లో నీటిని వాడుకునే బోరు బావి చుట్టూ సైతం ఇసుకను తవ్వేశారు. బోరు బావి కేసింగ్ పైప్ సైతం పూడుక పోయేలా తవ్విన తీరు అక్రమార్కుల ఆగడాలకు నిదర్శనంగా నిలుస్తోంది.


చందంపేట చెరువు ఆయకట్టులో తవ్వకాలు

ఇతర ప్రాంతాలకు రవాణా..

గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాలవారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో వాగు పొడవునా ఉన్న వ్యవసాయ బావుల్లో నీటిమట్టం తగ్గిపోతోందని రైతులు ఆక్రోశిస్తున్నా పట్టించుకునే వారు లేరు. ఇక్కడినుంచి తవ్వి తీసిన ఇసుకను ఇతర ప్రాంతాలకు రవాణాచేసి జేబులు నింపుకుంటున్నారు. చందంపేట శివారులో ఓ పరిశ్రమతో పాటు చిన్నశంకరంపేట, చేగుంట, తదిర ప్రాంతాలకు తరలిస్తున్నారని రుద్రారం, చందంపేట గ్రామాల ప్రజలు తెలిపారు. ట్రాక్టర్ ఇసుకను రూ.2,500 నుంచి 3 వేల వరకు విక్రయిస్తూ లబ్ధి పొందుతున్నారు.

అటవీ ప్రాంతాలను సైతం వదలని వైనం

మరోవైపు మండలంలోని గజగట్లపల్లి, ఖాజాపూర్, శాలిపేట, సూరారం, జంగరాయి తదితర గ్రామాల శివారు అటవీ ప్రాంతాల్లో వాగులు, వంకల నుంచి రేయింబవళ్లు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

- చంద్రశేఖర్, ఉప తహసీల్దారు, చిన్నశంకరంపేట

ఇసుక అక్రమ రవాణాపై నిఘావేస్తాం. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వీఆర్వోలతో (గ్రామ సేవకులు) పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయించి మండలంలో ఎక్కడా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేయకుండా చూస్తాం.


పెద్దచెరువుకు నీరువెళ్లే వాగు ఇలా..

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కాలమానిని ఆవిష్కరిస్తున్న నేతలు

రామాయంపేట, న్యూస్‌టుడే: వంజరి సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో పునరుద్ధరించేలా ఉప సభాపతి చొరవతో అసెంబ్లీలో చర్చకు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెరాస రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వంజరి సామాజిక వర్గం నూతన కాలమానిని సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ జితేందర్ గౌడ్, సర్పంచి ప్రభావతితో కలిసి రామాయంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, వంజరి సంఘం పట్టణాధ్యక్షుడు రాము, కార్యదర్శి మహేష్, జిల్లా డైరెక్టర్లు ఉన్నారు.

'బాధిత కుటుంబాలను ఆదుకోవాలి'

హవేలి ఘనపూర్ న్యూస్‌టుడే: మండల పరిధి రాజ్‌పేట్ గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఐదు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పీసీసీ అధికార ప్రతినిధి మామిండ్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం హవేలి ఘనపూర్‌లో ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం అందజేయాలని, దాంతో పాటు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు.

పందుల దాడిలో పంట ధ్వంసం

రామాయంపేట, న్యూస్‌టుడే: అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసమైన ఘటన మండల పరిధి గొల్పర్తిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కిషన్ రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేయగా వారం రోజులుగా అడవి పందులు దాడి చేసి పంటను ధ్వంసం చేస్తున్నాయి. రాత్రిళ్లు కాపలా ఉన్నా మందలుగా వస్తుండటంతో ఏమీ చేయలేక పోతున్నామని వాపోయాడు. అటవీ శాఖాధికారులకు నివేదించినా ప్రయోజనం లేకుండా పోయిందని, పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా పోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.


దెబ్బతిన్న మొక్కజొన్న పంటను చూపుతున్న బాధితుడు

మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రి బాయి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని వెలుగు బాలికల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి కొనియాడారు. బుధవారం పాఠశాలలో సావిత్రి బాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కృషిచేసిన ధీర వనిత అని అన్నారు. పురుషాధిక్య సమాజంలో మహిళల హక్కుల సాధనకు తుది శ్వాస వీడే వరకు పోరాడారని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాయంపేట, న్యూస్‌టుడే: తన దృఢ సంకల్పంతో మహిళల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం అన్నారు. బుధవారం సావిత్రి బాయి జయంతిని పురస్కరించుకుని ఆమె పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటి, మండల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.


మెదక్‌లో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

● స్వేరోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ నాటి సమాజానికి ఎదురొడ్డి మహిళలకు దారిచూపి సావిత్రి బాయి మార్గదర్శకురాలైందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కవిత, తదితరులు ఉన్నారు.

హవేలి ఘనపూర్: హవేలి ఘనపూర్ పాఠశాల, ఔరంగాబాద్ గ్రామాల్లో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల, ఘనపూర్ కూడలిలో ఆమెపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



రామాయంపేటలో మాట్లాడుతున్న స్వేరోస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త అయిన సావిత్రి బాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని (టీఎస్‌యూటీఎఫ్) తెలంగాణ స్టేట్ యూనియన్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య డిమాండు చేశారు. బుధవారం చిన్నశంకరంపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదగిరి, రామబ్రహ్మంల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్‌ను వెంటనే రద్దుచేసి పాత పింఛన్ అమలు చేయాలని కోరారు. అంతకుముందు సంఘం కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మురళి, సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఘనపూర్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు

మెదక్

నేడు అవగాహన సదస్సు

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వివిధ వైద్య చికిత్సలు, పరీక్షలపై సర్పంచులు, క్షేత్రస్థాయి వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చిన్నశంకరంపేట వైద్యాధికారి సవిత తెలిపారు. సదస్సులో రోగుల గుర్తింపు, అందించాల్సిన చికిత్సలు తదితరాలను వివరిస్తామని చెప్పారు. మండలంలోని సర్పంచులు, వైద్య సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.

మార్చి 31 నాటికి ఇంటింటికి తాగునీరు


అధికారులతో సమీక్షిస్తున్న ఉప సభాపతి పద్మ

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఉప సభాపతి, మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, ట్రాన్స్‌కో, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. శిరోతల ఉపరితల జలభాండాగారాల నిర్మాణం సత్వరం పూర్తిచేయాలని సూచించారు. ఖరీఫ్‌లో ఘనపూర్ ఆనకట్ట పరిధిలోని మహబూబ్ నహర్, ఫతేనహర్ కాలువల కింద పంటల సాగుకు ఈనెల 8న నీటి విడుదలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీన్ దయాళ్ యోజన ద్వారా నియోజకవర్గంలోని అన్నితండాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, ఇందుకు రూ.125 చెల్లించేలా గిరిజనులను చైతన్యపర్చాలని సూచించారు. చిన్నశంకరంపేట మండలంలో మీర్జాపల్లి, మడూర్, జంగరాయి, పాపన్నపేట మండలం కుర్తివాడ, మెదక్ మండలం రాజ్‌పల్లి, బాలనగర్, హవేలి ఘనపూర్ మండలం కూచన్‌పల్లిలో ఉపకేంద్రాల నిర్మాణానికి స్థల సేకరణ పూర్తయినట్లు తెలిపారు. మిషన్ కాకతీయ నాలుగో విడత కింద 150 చెరువులకు నిధులు మంజూరయ్యాయని, వాటికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. ర.భ. శాఖ ద్వారా చేపడుతున్న రహదారి, వంతెన నిర్మాణపనుల్లో వేగం పెంచి మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కొనాపూర్ సొసైటీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, జడ్పీటీసీ సభ్యురాలు లావణ్యరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ ఏసయ్య, డీఈ శివ నాగరాజు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ జగదీశ్వర్, ర.భ ఈఈ చంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ లలిత, డీఈ దినేశ్, ట్రాన్స్‌కో ఎస్‌ఈ శ్రీనాథ్, డీఈ వెంకటరత్నం, ఆర్డీవో నగేశ్ పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

మెదక్: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ఉద్యోగ నిర్వహణలో ఉన్నపుడు ప్రజలకు అందించే సేవలతోనే చిరకాల గుర్తింపు లభిస్తుందని విద్యుత్తు డీఈ వెంకటరత్నం అన్నారు. దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కె.లక్ష్మీనారాయణను బుధవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏడీఈ సత్యనారాయణ, ఏఈ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరి

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: పశు పోషకులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశువైద్యులు సలాఉద్దీన్ సూచించారు. మండల పరిధి బ్యాతోల్‌లో బుధవారం గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువైద్యులు విశ్వనాథం, సదర్ హమీద్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కనిపించని సూచికలు

రహదారి విస్తరణతో రామాయంపేట పట్టణం అభివృద్ధి చెందుతోంది. పనులు చేపట్టిన గుత్తేదారు, పర్యవేక్షిస్తున్న అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు పనుల్లో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.


అడ్డదిడ్డంగా నిల్వ చేసిన కంకర

విస్తరణ పనులు.. ఆచూకీలేని సూచికలు

తరచూ ప్రమాదాలతో వాహన చోదకుల ఆందోళన

పట్టని అధికారులు, గుత్తేదారు

న్యూస్‌టుడే, రామాయంపేట

● **పట్టణంలో** నూతనంగా నిర్మిస్తున్న రహదారిపై ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో ఇటీవల ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురు గాయపడ్డారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తున్న భూమ రాజు వారం క్రితం విధులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో వేగంగా ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. ఈ ఘటనలో అతని కాలుకు గాయం అవగా ద్విచక్ర వాహనం ధ్వంసమైంది.

● పట్టణానికి చెందిన మరో వ్యక్తి రహదారిపై నిల్వ చేసిన కంకర కారణంగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డాడు.

రామాయంపేట మండల కేంద్రంలో రహదారి విస్తరణ పనులు ప్రారంభమై మధ్యలో నిలిచిపోయాయి. గత ఏడాది డిసెంబరు నెల మొదటి వారంలో 'ఈనాడు'లో 'దుమ్ము.. ధూళి.. గుంతలు.' శీర్షికన కథనం ప్రచురించడంతో స్పందించిన అధికారులు రెండు రోజుల తరువాత పనులు ప్రారంభించారు. ఈ పనులు ప్రారంభించి నెల రోజులు అవుతున్నా పనులు చేస్తున్న స్థలాల్లో ఎక్కడా ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయక పోవడంతో నెల రోజుల వ్యవధిలో మూడు ప్రమాదాలు జరిగాయి. వాహనాలు అదుపు తప్పిన ఘటనలు అనేకం. అయినా నేటికీ సంబంధిత గుత్తేదారు, పర్యవేక్షిస్తున్న అధికారులు వాటి నివారణకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

రూ.7.9 కోట్ల విలువైన పనులు ఇలాగేనా..

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టణంలో 2.9 కిలోమీటర్ల మేర పనులను రూ.7.9 కోట్లతో చేపట్టారు. మెదక్ వైపు నుంచి ప్రస్తుతం తారు పనులు ప్రారంభించారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి తెచ్చిన కంకరను గుత్తేదారు అడ్డదిడ్డంగా నిల్వ చేయడంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చూడాల్సి ఉండగా కనీస జాగ్రత్తలు కూడా పాటించడం లేదు. పనులు జరుగుతున్న ప్రాంతంలో రేడియం రిబ్బన్లు కట్టాల్సి ఉండగా వాటి జాడలేదు. తవ్వకాలు చేపట్టిన వైపు రేడియంతో కూడిన సంచులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా ఢీకొంటున్నాయి. కొత్త, పాత దారి మధ్యలో ఉన్న కంకర ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందిగా మారింది.

రహదారిపైనే నిర్మాణ సామాగ్రి...

మెదక్ వైపు నుంచి నిర్మిస్తున్న రెండు వరుసల రహదారిలో ఒకవైపు కొద్దిమేర తారు పూర్తిచేశారు. ప్రస్తుతం దానిపై విభాగిని నిర్మిస్తున్నారు. మరోవైపు తారు వేస్తుండగా అందుకు అవసరమైన రోలరు, యంత్రాలు, ట్రాక్టర్లను నిలిపి ఉంచారు. దీంతో వాహనాలు వెళ్లేందుకు అవకాశం ఉండటం లేదు. ఒకవైపే రాకపోకలు సాగిస్తున్న వాహనాలకు సైతం ఇబ్బందులు కలిగేలా విభాగిని నిర్మాణానికి తెచ్చిన కంకర, ఇసుకను రహదారిపైనే కుప్పలుగా పోసి ఉంచారు. అక్కడే మలుపు ఉండటం, ఎలాంటి సూచికలు లేకపోవడంతో పాటు సమీపంలోకి వచ్చేవరకు ఇబ్బంది తెలియక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు అధికారులు, గుత్తేదారు తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


రహదారిపైనే ప్రమాదకరంగా ఇసుక, కంకర

ఓవైపు పనుల్లో జాప్యం.. ఇక్కట్లు

పట్టణంలో 2.9 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణలో భాగంగా మెదక్ వైపు నుంచి పనులు ప్రారంభించగా వివేకానంద చౌరస్తా నుంచి డి.ధర్మారం రోడ్డు వరకు కంకర వేసి వదిలేశారు. ఇది జరిగి నెలలు గడుస్తున్నా అటువైపు దృష్టి సారించక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం సంగారెడ్డి, మెదక్-సిద్దిపేట, వరంగల్ వైపు రామాయంపేట మీదుగా వెళ్లే బస్సులు, లారీలు, ఆటోలు, ఇతర వాహనాలు వెళుతున్న సమయంలో వచ్చే దుమ్ముతో స్థానికులు సతమతమవుతున్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని, అంతవరకు కనీసం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇప్పటికే గుత్తేదారుకు సూచించాం..

- వెంకటేశం, ఏఈ, ఆర్అండ్‌బీ, రామాయంపేట

పనులు చేస్తున్న గుత్తేదారుకు ఇప్పటికే సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించాం. సత్వరం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. సత్వరం రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని చూస్తున్నాం. అందులో భాగంగానే ప్రస్తుతం మెదక్ వైపు నుంచి పనులు కొనసాగుతున్నాయి. అవి పూర్తవగానే రెండో వైపు పనులు ప్రారంభిస్తాం.

దైనందిని ఆవిష్కరణ

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన నూతన సంవత్సర దైనందినిని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రణీద్‌కుమార్, నాయకులు సిద్దిరాములు, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, వినయ్, నవీన్, రత్నాకర్, కుమార్, దుర్గ, రాములు పాల్గొన్నారు.

పీఆర్టీయు కాలమానిని ఆవిష్కరణ

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: పీఆర్టీయూ 2018 కాలమానిని ఆ సంఘం నాయకులు బుధవారం మెదక్ ఎంఈవో చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. సంఘం నాయకులు సతీష్‌రావు, రామకృష్ణ, సంతోష్ కుమార్, రఘుబాబు, సత్యనారాయణ రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో నీలకంఠం, తదితరులు

వర్గీకరణకు డిమాండ్


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాల్‌రాజ్, బాధ్యులు రవి, ప్రభాకర్, మధు, కృష్ణ, సైదులు, కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణను చేస్తామని భాజపా హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు.

లోపించిన పారిశుద్ధ్యం.. స్థానికులకు శాపం

పాపన్నపేట, న్యూస్‌టుడే: పాపన్నపేటలోని దున్న యాదా గౌడ్, శంకరయ్యల ఇళ్ల ఎదుట పారిశుద్ధ్యం శాపంగా మారింది. మురుగు ముందుకు కదలక పోవడంతో తరచూ రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని అక్కడివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల ముందు మురుగు కాలువల్లో మురుగు సక్రమంగా ముందుకు కదలకపోవడంతో దోమలకు స్థావరంగా మారిందన్నారు. ఇందుకు తోడు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమస్య పరిష్కారానికి పలుమార్లు విన్నవించినా స్పందన కొరవడిందని వాపోతున్నారు. దీంతోపాటు గ్రామంలోని కొన్ని వాడల్లో మురుగు కాలువలు శిథిలావస్థకు చేరడంతో ఇళ్లముందు నుంచి మురుగు కదలడం లేదు. ముఖ్యంగా మండల కేంద్రంలో మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. కాలువలు శిథిలావస్థకు చేరడంతో చెత్తా చెదారం చేరి మురుగు నిలుస్తోంది. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో, నెహ్రూ విగ్రహం వద్ద చెత్త పేరుకుపోయి పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ మార్గంలోనే పాలకులు, అధికారులు రాకపోకలు సాగిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. చెత్త సేకరణకు ప్రభుత్వం అందించిన సైకిళ్లు పంచాయతీ కార్యాలయంలో అలంకారప్రాయంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు విన్నవిస్తున్నారు.


పాపన్నపేటలో ఇళ్ల ముందు మురుగు


నెహ్రూ విగ్రహం ఎదుట ఇలా.

CLASSIFIEDS

అందుబాటులో ఆధునిక వసతులు

కార్పొరేట్‌ను తలదన్నే రీతిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ● రూ.10 లక్షలతో శౌచాలయాలు

న్యూస్‌టుడే, నర్సాపూర్

అది పేరుకే ప్రభుత్వ డిగ్రీ కళాశాల.. అందులో కార్పొరేట్ కళాశాలలో సైతం లేని అత్యాధునిక శౌచాలయాలను నిర్మించారు. ఇందుకు రూ.10 లక్షల వరకు నిధులు వ్యయం చేశారు. గదుల్లో టైల్స్ ఏర్పాటు చేశారు. చేతుల శుభ్రతకు ప్రత్యేకంగా వాష్ బేసిన్లు అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా నిర్మించారు. నేడు అవి అందుబాటులోకి వస్తుండటంతో విద్యార్థుల్లో హర్షం వ్యక్తమవుతుంది. మండలంలోని పెద్దచింతకుంటలో నూతనంగా నిర్మించిన సొంత భవనాల్లోకి నర్సాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఇటీవల తరలించారు. అక్కడ శౌచాలయాలు లేక పోవడంతో విద్యార్థుల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కేవలం కళాశాల భవనాలకు మాత్రమే నిధులు అవగా అంతవరకే పనులు పూర్తిచేశారు. శౌచాలయాలు లేకపోవడంతో ఇక్కడికి వచ్చేందుకు విద్యార్థులు ఆసక్తి చూపలేదు. దీంతో భవన నిర్మాణాలు పూర్తయినా నెలల తరబడి భవనాలు వృథాగానే ఉండిపోయాయి. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి కొన్ని నెలలక్రితం నర్సాపూర్ వచ్చిన మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సదరు భవనాలను సందర్శించారు. పరిస్థితిని కళ్లారా చూసిన ఆయన శౌచాలయాల నిర్మాణానికి వెంటనే రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆ మొత్తాన్ని శౌచాలయాలకే కేటాయించగా పంచాయతీరాజ్ డీఈ వేణుగోపాల్, ఏఈ స్వామిదాసులు దగ్గరుండి పనులు చేపట్టారు. మొత్తం ఎనిమిది శౌచాలయాలు విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా టైల్స్‌తో నిర్మింపజేశారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ఏడు వాష్ బేసిన్లు సైతం అందుబాటులోకి తెచ్చారు. ఈ అంశంపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన శౌచాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. శౌచాలయాలు అందుబాటులోకి రావడంతో కళాశాలను నూతన భవనంలోకి తరలించామన్నారు.



శౌచాలయాలను పరిశీలిస్తున్న అధికారులు



లోపల నిర్మాణం ఇలా..

'స్త్రీనిధి' రుణాల వడ్డీరేటు తగ్గింపు



తూప్రాన్‌లో మాట్లాడుతున్న స్త్రీనిధి ఏజీయం అనంతకిషోర్

తూప్రాన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీనిధి ఏజీయం అనంతకిషోర్ సూచించారు. బుధవారం ఆయన తూప్రాన్‌లోని ఐకేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 2017-2018 ఆర్థిక సంవత్సరంలో 3,330 సంఘాలకు సంబంధించి 13,464 మంది మహిళలకు రూ.61 కోట్లు రుణం ఇవ్వాలన్నది లక్ష్యమని, ఇప్పటివరకు రూ.36 కోట్లు అందించామన్నారు. మార్చిలోగా మిగతా రూ.25 కోట్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కాగా ఇప్పటివరకు 13.5 శాతంగా ఉన్న వడ్డీ రేటును ప్రభుత్వం 12.5 శాతానికి తగ్గించిందని చెప్పారు. అలాగే ఒక్కో గ్రూపునకు ఇచ్చే రుణం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు బీమా సౌకర్యం ఉందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు ఇందిరాక్రాంతి పథంలో సభ్యులుగా ఉన్న మహిళల పిల్లలు పదో తరగతిలో మండలంలో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిస్తే వారికి ఇంటర్‌లో ఏడాదికి రూ.2500 చొప్పున రెండేళ్ల పాటు ఉపకారవేతనం అందుతుందని చెప్పారు. సమావేశంలో తూప్రాన్, మనోహరాబాద్ ఐకేపీ ఏపీయంలు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సీసీలు కృష్ణవేణి, గోవింద్, లత, సునీత, మమత, విజయలక్ష్మి తదితరులున్నారు.

నిర్వాసితులకు మెరుగైన సౌకర్యాలు



లింగరాజుపల్లి వద్ద ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరామరెడ్డి

గజ్వేల్, ములుగు, న్యూస్‌టుడే: కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల్లో భూమిని, ఇళ్లను కోల్పోతున్న నిర్వాసితులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని జిల్లా పాలనాధికారి వెంకటరామరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ములుగు మండలం తున్కిబొల్లారం, గజ్వేల్ పట్టణ శివారులో నిర్మించనున్న స్థలాలను పరిశీలించారు. భూనిర్వాసితులను కడుపులో పెట్టుకుని చూసుకునేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఇందులో ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదన్నారు. రెండు పడక గదుల ఇళ్లు, మౌలిక సదుయాలు కల్పిస్తామన్నారు. గజ్వేల్ శివారులో లింగరాజుపల్లి వద్ద ఇళ్లను నిర్మించడంతో హౌజింగ్‌బోర్డు కాలనీ, ఆర్డీవో కార్యాలయం, రింగురోడ్డు ఇలా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం గజ్వేల్‌లోని 100 పడకల ఆస్పత్రిని సందర్శించి పనులు పరిశీలించారు. త్వరతగతిన పూర్తి చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, గడా ఓఎస్డీ హనుమంతరావు, తహసిల్దారు నిర్మల తదితరులున్నారు.

'ఓబీసీలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలి'

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశ జనాభాలో 52 శాతం ఉన్న ఓబీసీలు స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్‌లో సమగ్ర పాత్ర పోషించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ యాదవ్ కోరారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓబీసీలకు తాత్కాలిక లబ్ధి చేకూర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ విషయంలో ఓబీసీలు అప్రమత్తంగా ఉండి చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు. భాజపా జిల్లా అధ్యక్షులు రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ.. ఓబీసీలు వ్యవసాయ, ఉద్యోగరంగాల్లో చూపుతున్న శ్రద్ధ రాజకీయ రంగంపై చూపడం లేదని అన్నారు. సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సందీప్, జిల్లా ఇన్‌ఛార్జి సత్యనారాయణ గౌడ్, నాయకులు లక్ష్మణ్, సదానంద రాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ యాదవ్

ఘనంగా తిరుమంజనం

నాచగిరిలో ముగిసిన అధ్యయనోత్సవాలు

వర్గల్, న్యూస్‌టుడే: నాచారంగుట్ట లక్ష్మినరసింహ్మా స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా చివరిరోజు పలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం పండితులు కృష్ణమాచార్యులు, జగన్నాథాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి నిత్య అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణ జరిపి ప్రత్యేక పూజలు చేపట్టారు. మహామండపంలో రామానుజ స్వామికి అభిషేకాలు చేస్తూ తిరుమంజనం క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. తర్వాత మూలవర్యులకు వేదమంత్రోశ్ఛరణలతో ద్రవిడ ప్రబంధ పారాయణం నిర్వహించారు. ఈవో సుధాకర్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షించారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

తేజోధర్ విజృంభణ

వెస్లీ విజయం ● స్ప్రైట్ ఈసీసీ కప్- 2017


తేజోధర్ (5/6)

ఈనాడు, హైదరాబాద్: తేజోధర్ (5/6) విజృంభించడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో వెస్లీ డిగ్రీ కళాశాల సత్తాచాటింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం ప్రసాద్ మైదానంలో సీనియర్స్ మ్యాచ్‌లో వెస్లీ 32 పరుగుల ఆధిక్యంతో డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్లీ 10 ఓవర్లలో 2 వికెట్లకు 115 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. వికాస్ (38; 18 బంతుల్లో 7x4, 1x6), సందీప్ (33; 21 బంతుల్లో 7x4), ప్రజ్వల్ (24; 14 బంతుల్లో 2x4, 1x6) చెలరేగారు. అనంతరం డాక్టర్ బీవీ రాజు కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 83 పరుగులు చేసింది. తేజోధర్ ఐదు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు. విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు వాకోవర్ లభించింది.


వెస్లీ డిగ్రీ కళాశాల ఆనందోత్సాహం

మెరిసిన నాగరాజు: నాగరాజుగౌడ్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో ప్రసాద్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో వివేకవర్ధిని ఇంజినీరింగ్ కళాశాల 8 పరుగుల ఆధిక్యంతో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన వివేకవర్ధిని 10 ఓవర్లలో 3 వికెట్లకు 94 పరుగులు సాధించింది. నాగరాజుగౌడ్ (40; 28 బంతుల్లో 7x4) రాణించాడు. బదులుగా మల్లారెడ్డి కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 86 పరుగులు చేసింది. అశ్విత్ (52; 36 బంతుల్లో 6x4, 2x6) పోరాటం వృథా అయింది. నాగరాజుగౌడ్ (2/9) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచాడు.

★ సీనియర్స్: ★ ఏవీ కళాశాల: 84/1 (సతీశ్ 23 నాటౌట్, మనోహరన్ 21 నాటౌట్, హృదయ్ 25, అజయ్‌నాయక్ 1/19), ఈథమ్స్ డిగ్రీ కళాశాల: 85/5 (కుశాల్ 35 నాటౌట్, కౌశిక్ 13, అజయ్ 2/12, సమీర్ 2/16), ★ **ఆర్‌జీ కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్:** 56/4 (సుందర్ 17, సూర్య తేజ 1/1, అమిత్ 1/7), **భవన్స్ వివేకానంద కళాశాల:** 61/3 (రేవంత్ 17 నాటౌట్, ఆకర్ష్ 15, సాయికిరణ్ 2/15), ★ **సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ అండ్ ఫీజీ కళాశాల:** 47/9 (అరవింద్ 13, షకీల్ 2/6, విఘ్నేష్ 2/7, రాజ 2/12), **జేఎన్‌టీయూ హెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 48/5 (ఆశిష్ 28, భాను 1/2), ★ **వెస్లీ డిగ్రీ కళాశాల:** 115/2 (వికాస్ 38, సందీప్ 33, ప్రజ్వల్ 24, ఖలీద్ 1/23), **డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 83/7 (రాజు 26, ఖలీద్ 19, తేజోధర్ 5/6, అఖిల్ రాఠోడ్ 1/9), ★ **విశ్వ విశ్వాని స్కూల్ ఆఫ్ బిజినెస్:** 105/5 (అన్వేష్ 31, అజయ్ 25, ప్రేమ్ 1/19), **తిరుమల ఇంజినీరింగ్ కళాశాల:** 93/2 (సుమన్ 38 నాటౌట్, పవన్ 22, విజయ్ 1/10), ★ **చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 94/8 (జ్ఞాని 26 నాటౌట్, నవీన్ 18, హర్షిత్ 4/11, గిరి 1/11), **ఆర్‌జీ కేడియా ఇంజినీరింగ్ కళాశాల:** 66/6 (వినోద్ 32 నాటౌట్, ఆహన్ 2/15, అనిల్ 2/12), ★ **యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్:** 76/8 (విజయ్ 27, అనిల్ 2/9, రిత్విక్ 2/19), **సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల:** 78/6 (రిత్విక్‌యాదవ్ 26, శివశంకర్ 3/10, నగేశ్ 2/15), ★ **బీజేఆర్ ప్రభుత్వ కళాశాల:** 71/9 (నారాయణ నాయక్ 13, అలీ ఖురేషి 12, సాయికిరణ్ 12, లోకేశ్ 2/13, వీరేశ్ 1/7, రాజేశ్ 1/11), **వసుంధర డిగ్రీ కళాశాల:** 64/8 (రాజేశ్ 12, అలీ ఖురేషి 3/10, సాయికిరణ్ 2/12, ప్రశాంత్ 2/19), ★ **శ్రీవెంకటేశ్వర బీపీఈడీ:** 55/9 (ప్రవణ్ 11, లక్ష్మణ్ 11, రాహుల్ 3/6, శ్రవణ్ 2/6, శ్రీనివాస్ 2/7), **అరోరా కళాశాల:** 43 (ఆశిష్ 11, యాదగిరి 2/3, నవీన్ 1/5, వేణుకుమార్ 1/12), ★ **వివేకవర్ధిని ఇంజినీరింగ్ కళాశాల:** 94/3 (నాగరాజుగౌడ్ 40, ధరణ్ 18, శ్రవణ్ 1/17, సచిన్ 1/18, సాయి విలాస్ 1/18), **మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల:** 86/3 (అశ్విత్ 52, శ్రవణ్ 18 నాటౌట్, నాగరాజు గౌడ్ 2/9, మహేశ్ 1/12), ★ **పెండేకంటి లా కళాశాల:** 72/4 (శివదత్త 36 నాటౌట్, సిద్ధు 1/8, చిన్మయ్ 1/9, సాయి సందీప్ 2/15), **వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 73/2 (చిన్మయ్ 40 నాటౌట్, జాన్ రాబర్ట్ 16, సాజిద్ 13 నాటౌట్, అభిషేక్ 1/17, చంద్రకాంత్ 1/21)

'మెదక్ డీఈఓపై చర్యలు తీసుకోవాలి'

హైదరాబాద్: 'అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను వెనకేసుకొస్తూ, తనను సస్పెండ్ చేసిన మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)పై చర్యలు తీసుకోవాలి' అని బాధిత ప్రధానోపాధ్యాయురాలు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బానోతు కిషన్‌నాయక్ తదితరులతో సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, స్కూల్ డైరెక్టరేట్‌లో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తూప్రాన్ మండలం, అల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు తనపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఆ విషయంలో డీఈఓ విజయకుమారి సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు వివరించారు. స్థానికంగా పలుకుబడి ఉన్న ఉపాధ్యాయుల ఒత్తిడితో ఆ ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని ఒత్తిడి తెచ్చారని, వినకపోతే తననే సస్పెండ్ చేశారని బాధితురాలు తెలిపారు. వేధిస్తున్న ఉపాధ్యాయులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తొలగించిన ప్రధానోపాధ్యాయురాలిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బానోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు.

జిల్లా అభివృద్ధికి ఇతోధిక చర్యలు: ఉప సభాపతి

మెదక్ కలెక్టరేట్: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నారని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక బిషప్ బంగ్లాలో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాను అన్ని రంగాల్లో ఇతోధికంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 2018లో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సీఎస్ఐ మెదక్ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ డా.సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ చర్చి కాంపౌండ్‌లో వెయ్యి మంది సేదతీరేందుకు వసతి, పశువైద్య కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎస్ఐ ఆసుపత్రిని పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సభాపతి, బిషప్ కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులను చర్చి కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, తెరాస రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్, కౌన్సిలర్లు వెంకటరమణ, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్, సలాం, డీపీవో హనోక్, డీటీడబ్ల్యూఓ కోటాజీ, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి రమేశ్ బాబు, ఆర్డీవో నగేశ్, బిషప్ సతీమణి వజ్ర సాల్మన్, ప్రెసిబిటరీ ఇన్‌ఛార్జి రెవరెండ్ రాబినసన్, చర్చికమిటీ సభ్యులు అరుణ్ దయారాజ్, గెలెన్, జాయ్ ముర్రే, సుధాకర్, రోలాండ్ పాల్, తెరాస నాయకులు లింగారెడ్డి, కృష్ణ, జీవన్‌రావు పాల్గొన్నారు.

● నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డిని పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆయా సంఘాల బాధ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జిల్లా సంయుక్తపాలనాధికారి నగేశ్, పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్, తెరాస నాయకులు జీవన్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్యాంరావు, కార్యదర్శి దొంతి నరేందర్, అసోసియేట్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, కోశాధికారి సుధాకర్, బాధ్యులు నాగరాజు గౌడ్, శ్రీహరి రాజు, శివాజీ, అశోక్‌రెడ్డి తదితరులు ఉప సభాపతిని కలిసి శుభకాంక్షలు తెలిపారు.

అసౌకర్య'గిరి'..!

(మొదటి పేజీ తరవాయి) సమస్య. ఉన్న వాటిలో నీరు, శౌచాలయం తదితరాల పరిస్థితి అధ్వానంగా మారింది. ముఖ్యంగా 101 సత్రాల సముదాయంలో పరిస్థితి మరీ దారుణం. పలు గదులలో నీరు, శౌచాలయ సౌకర్యం లేదు. అతిథిగృహాలలో కూడా నిర్వహణ కొరవడింది. దీంతో భక్తులు ప్రైవేటు సత్రాలకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ అద్దెలు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని భక్తులు అంటున్నారు.

● క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనాలంటే పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. మురుగుపారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. చాలా చోట్ల కాల్వలు ఆనవాళ్లే లేవు. ఆలయ కోనేరు పక్కన నిర్మించిన సామూహిక శౌచాలయాలు నిరుపయోగంగా వదిలేయటం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ.

● క్షేత్రానికి మిషన్ భగీరథ పథకం తాగునీరు ఉన్నా నిర్వహణ లేక భక్తులకు అందుబాటులో వుండటం లేదు. నీటి సరఫరా చేసే ట్యాంకు శిథిలావస్థకు చేరిందని కూల్చివేశారు. తిరిగి నిర్మించకపోవంతో నేరుగా పైపులతోనే సరఫరా చేస్తున్నారు. ఏవైనా అవాంతరాలు వస్తే సరఫరా పూర్తిగా నిల్చిపోయే పరిస్థితి నెలకొంది. ఆలయం పైభాగంలో ఒక్క కుళాయి కూడా లేకపోవటం గమనార్హం.

ప్రణాళిక ఊసేది.?: బృహత్ ప్రణాళిక(మాస్టర్ ప్లాన్) అటకెక్కినట్టే కనిపిస్తోంది. నూతన పాలకమండలి వచ్చిన తర్వాత ఆర్భాటంగా ప్రణాళిక ప్రక్రియను మొదలుపెట్టారు. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ప్రణాళిక ప్రతిపాదనలు అంతా సిద్ధం చేశాక ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి... ఆయన ఆమోదముద్రతో భారీగా నిధులు తెచ్చి.. ప్రణాళికను అమలు చేస్తారన్న ప్రచారం జరిగింది. ఈ మేరకు పలుమార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సమావేశాలు నిర్వహించారు. ప్రణాళిక ముసాయిదా ప్రతి, మ్యాప్‌ను సైతం తయారు చేశారు. ఏమైందో కానీ ప్రస్తుతం దాని ఊసేలేకుండా పోయింది.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం: కొట్టాల యాదగిరి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు

బృహత్ ప్రణాళికను రూపొందిస్తున్నాం. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించటానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించుకుని మురుగు పారుదల వ్యవస్థను నిర్మిస్తాం. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. దాతల సహకారంతో భక్తులు బస చేయటానికి కాంప్లెక్సులు నిర్మిస్తాం. ఈ పనులు త్వరలోనే మొదలు పెడతాం.

అందుబాటులోకి అధునాతన వైద్యం!

(మొదటి పేజీ తరవాయి) తరలుతున్నారు. కొందరు హైదరాబాద్‌కు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. గజ్వేల్‌లో ప్రాంతీయ వైద్యశాలతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలే ఉన్నాయి. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా నిత్యం దాదాపు మూడు వేల మంది వివిధ వ్యాధులతో సర్కారు ఆస్పత్రులకు వస్తున్నారు. మరో వెయ్యి మంది ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన కేసీఆర్.. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. 2014, జూన్ 4న గజ్వేల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రకటించిన పలు వరాల్లో ప్రాంతీయ ఆస్పత్రి కూడా ఒకటి. అధునాతన వైద్యం అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ మేరకు 2015, మే నెలలో నిధులు మంజూరు చేసి.. పనులు ప్రారంభింపజేశారు. కొత్త ఆస్పత్రి భవనం అందుబాటులోకి రాగానే సాధారణ వ్యాధులతో పాటు కీళ్లు, నేత్ర, పంటికి సంబంధించిన శస్త్రచికిత్సలు చేయనున్నారు. అన్ని హంగులతో పూర్తికావచ్చిన భవనంలో ప్రస్తుతం వైద్యపరికాలను బిగిస్తున్నారు. అన్నీ సమకూర్చాక ఈనెలలోనే ముఖ్యమంత్రి చేత అధునాతన భవనాన్ని ప్రారంభింపజేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు.. సదవకాశం

(మొదటి పేజీ తరవాయి) సంవత్సరం చదివే విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ఈ మేరకు ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా రూపొందించి పంపాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే ప్రక్రియ చేపట్టారు.

తొలుత వంద మందికి...: కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారిలో ఆసక్తి కనబరచిన వారి పేరు, చదువుతున్న గ్రూపు, పదవ తరగతిలో సాధించిన జీపీఏ, చిరునామా, చరవాణి నెంబరు సేకరిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు, 50 మంది విద్యార్థినులకు కలిపి మొత్తం వంద మందికి శిక్షణ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. 'భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఇది చక్కని అవకాశం. ఇంజినీరింగ్, మెడిసిన్ చేయాలనుకునే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ పేర్కొన్నారు

నేనే తీగలను వేయిస్తా

(మొదటి పేజీ తరవాయి) కల్పించాలని ఎస్ఈ శ్రీనాథ్‌ను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రాబోయే పదేళ్ల వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్తు సమస్యలను తీర్చడానికి ఐపీడీఎస్ ద్వారా రూ.6 కోట్లు మంజూరైనట్లు ఉపసభాపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన హవేలిఘణపూర్ మండలం దూప్‌సింగ్‌తండాకు చెందిన బాధిత కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పర్యటనలతో పరిజ్ఞానం

నిధులు కేటాయించిన విద్యాశాఖ ■ సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, నంగునూరు రూరల్

పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్షేత్రపర్యటనలు చేపడితే ఆ అనుభవాలు జీవితాంతం గుర్తుండిపోతాయి. క్షేత్ర పర్యటనలతో వినోదం, విజ్ఞానం సొంతమవడంతోపాటు చిన్నారులు సైతం కొత్త ఉత్సాహం వస్తుంది. విహారయాత్రలో భాగంగా పలు ప్రదేశాలను పర్యటించడంతో అక్కడ ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు, దేవాలయాల ప్రత్యక్ష పరిశీలన చిన్నారుల మనస్సుల్లో చెరగని ముద్ర వేస్తాయి. ఈ నేపథ్యంలో యాత్రల ప్రాధాన్యం గుర్తించిన విద్యాశాఖ పాఠశాలలకు విజ్ఞాన యాత్రలకు వెళ్లడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులకు అనుమతి ఇచ్చింది. ఒక్కో విద్యార్థికి రూ. 200 చొప్పున కేటాయించింది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అక్కడి చారిత్రక నగరాలు, కట్టడాలు, ఆలయాలను పరిశీలిస్తున్నారు. ఏవైనా సందేహాలు ఉంటే విద్యార్థులు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నారు. మెదక్ జిల్లాలో 73 పాఠశాలలకు ఇలా 6.13 లక్షలు కేటాయించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు మండలాల్లో ఉన్నత పాఠశాలలు 30 ఉండగా 9, 10 చదువుతున్న విద్యార్థులు మొత్తం 2025 మంది చదువుతున్నారు. రెండు మండలాల్లో కలిపి 8 పాఠశాలలకు విద్యాశాఖ అనుమతి లభించింది. ఆయా పాఠశాలలకు రూ. 8400 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ నిధులతో పాఠశాలలోని 42 మంది విద్యార్థులు విహార యాత్రకు వెళ్లిరావచ్చు. ఈ ప్రక్రియ అంతా 2018 జనవరి 10వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లొచ్చారు. కొందరు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలను తిలకించగా మరికొందరు వరంగల్‌కు వెళ్లి వచ్చారు.


రామోజీ ఫిల్మ్‌సిటీలో బాహుబలి సెట్టింగ్ వద్ద విద్యార్థులు

బహుళ ప్రయోజనం

- తగిరెడ్డి దేశిరెడ్డి, ఎంఈవో, నంగునూరు

క్షేత్ర పర్యటనలతో చిన్నారుల్లో విజ్ఞానం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అపశ్రుతి చోటుచేసుకోకుండా ఉపాధ్యాయులంతా తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. క్షేత్ర పర్యటనలు గతంలో ఉన్నప్పటికి విద్యార్థులు సొంత డబ్బులు చెల్లించాల్సి వచ్చేది. తాజాగా విద్యాశాఖ నిధులు ఇవ్వడంతో రాష్ట్రంలో ఉన్న ప్రసిద్ధ క్షేత్రాలను చూడవచ్చు. ఇది విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడుతుంది.

సమకాలీన అంశాలపై అవగాహన ...

- అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాలమాకుల



విహారయాత్ర ఒక రోజు కార్యక్రమంలో భాగంగా మా పాఠశాల నుంచి 53 మంది విద్యార్థులు ఆరుగురు ఉపాధ్యాయులం కలిసి వర్గల్‌లోని సరస్వతీ దేవాలయాన్ని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామోజీ ఫిల్మ్‌సిటీ, సంఘీ దేవాలయాన్ని సందర్శించాం. వివిధ రంగాలకు చెందిన అంశాలపై పిల్లలకు అవగాహన కలిగే విధంగా రామోజీ ఫిల్మ్‌సిటీని ఎంచుకున్నాం. అందులోని బాహుబలి సెట్టింగ్‌లు, పలు దేశాల సంప్రదాయాలు, భాషలను ప్రత్యక్షంగా చూసి ఎంతో ఆనందించారు.

ఎన్నో మధుర జ్ఞాపకాలు

- రమ్యశ్రీ, పదో తరగతి, గట్లమల్యాల



క్షేత్ర పర్యటనలో భాగంగా స్నేహితులతో కలిసి ఓరుగల్లు కోట, రామప్ప, భద్రకాళి దేవాలయాలను సందర్శించాం. అక్కడి చారిత్రక కట్టడాలు, సంప్రదాయాలను ప్రత్యక్షంగా చూడడం జీవితంలో మరిచిపోలేని మధుర జ్ఞాపకాలు. విహార యాత్రలతో ప్రత్యక్ష అనుభూతితోపాటు విజ్ఞానం పెంపొందింది. భవిష్యత్తులో వాటికి సంబంధించిన అంశాలు పరీక్షల్లో వస్తే సులువుగా సమాధానం రాయగలం. ప్రభుత్వ ప్రోత్సాహంతో స్నేహితులందరం కలిసి విహారయాత్రలో ఉత్సాహంగా గడిపాం.

చౌరవ.. గుర్తింపు.. రాణింపు

విద్యార్థుల్లో క్రీడలపై ఉన్న ఆసక్తిని గుర్తించి వారిలో ఉత్తేజం నింపి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చేస్తున్నారో వ్యాయోపాధ్యాయుడు. ప్రత్యేక చొరవతో వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తుండటంతో పలు పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తున్నారు. అలా ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 15 మంది, రాష్ట్రస్థాయిలో వందకుపైగా విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని పలువురి ప్రశంసలు అందుకున్న ఏటిగడ్డ కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.


శిక్షణ పొందుతున్న ఏటిగడ్డ కిష్టాపూర్ విద్యార్థులు (పాతచిత్రం)

న్యూస్‌టుడే, తొగుట

జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు

మండలంలోని ఏటిగడ్డ కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదేళ్లుగా నెట్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, సాఫ్ట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఖోఖో క్రీడల్లో పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతిభ చాటారు. ఇప్పటి వరకు వందమందికి పైగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. అందులో 15 మంది రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయిలో సత్తా చాటి పాఠశాలకు పేరు తెచ్చిపెట్టారు. ఎస్జీఎఫ్ పేరిట వరంగల్‌లో నిర్వహించిన నెట్‌బాల్ క్రీడల్లో రాణించి అనంతరం ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటారు.

- అండర్-14 బాలికల విభాగంలో ఎస్.లక్ష్మి రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననుంది.
- వాలీబాల్ అండర్ -14 బాలికల విభాగంలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడల్లో భాగ్యశీల పాల్గొని పలువురి మన్ననలు అందుకుంది.
- అండర్-17 విభాగంలో వరంగల్‌లో నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్న పూజ జాతీయ స్థాయికి ఎంపికైంది.
- అండర్-16 విభాగంలో నిజామాబాద్‌లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న ప్రసాద్ ద్వితీయ స్థానంలో నిలిచాడు.
- అండర్-17 బాలుర విభాగంలో తాండూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్‌లో పాల్గొన్న అజయ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు.
- అండర్-17 బాలుర విభాగంలో నిజామాబాద్‌లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ క్రీడల్లో పాల్గొన్న మధు ద్వితీయ స్థానంలో నిలిచాడు.

ఇలా వందకు పైగా విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించగా ఇప్పటి వరకు 15 మంది జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు పేరుతెచ్చారు.


ఎస్.లక్ష్మి, జాతీయ స్థాయి నెట్‌బాల్ క్రీడాకారిణి


రామకృష్ణ, క్రీడాకారుడు


తులసి, రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారిణి

శిక్షణలో నలుగురు విద్యార్థులు..

ఇప్పటి వరకు వివిధ క్రీడల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణించిన నలుగురు విద్యార్థులు వ్యాయామోపాధ్యాయ శిక్షణకు ఎంపికై శిక్షణ పొందుతుండటం గమనార్హం. వ్యాయామోపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి ప్రేరణతో వారు వివిధ క్రీడల్లో రాణిస్తున్నారు. ఇక్కడ చదివిన నలుగురు విద్యార్థులు కృష్ణ, దివ్య, లావణ్య, నవీన్‌లు పీఈటీలుగా ఎంపికై శిక్షణ పొందుతుండటం విశేషం.



వివిధ క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు (పాత చిత్రం)

అందరి సహకారంతోనే ...: గోవర్ధన్‌రెడ్డి, పీఈటీ, ఏటిగడ్డ కిష్టాపూర్

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ ఇస్తున్నా. విధి నిర్వహణలో భాగంగా విద్యార్థులు ఏ క్రీడలో ఎవరు రాణిస్తారో గుర్తించి మెలకువలు నేర్పుతున్నా. వారి ఆసక్తి, అభిరుచి మేరకు ఆచరించి ఆయా క్రీడల్లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణిస్తున్నారు.





సిద్దిపేట-కరీంనగర్ రహదారిపై పిల్లి కళేబరం ఉందని పదో వార్డుకు చెందిన సంతోష్ బుధవారం ఉదయం యాప్‌లో చిత్రం పోస్ట్ చేశారు. రెండు గంటల్లోపు సిబ్బంది దానిని అక్కడి నుంచి తొలగించారు.



బల్దియా దుకాణ సముదాయం వద్ద రోడ్డుపై చెత్త ఉందని 8వ వార్డుకు చెందిన ప్రవీణ్ చిత్రాన్ని యాప్‌లో పోస్ట్ చేశారు. అరగంటలో సిబ్బంది చేరుకుని చెత్తను తొలగించారు. చెత్తను తొలగించామని పేర్కొంటూ రహదారి చిత్రాన్ని యాప్‌లో పెట్టారు.


చెత్త తొలగించాక రహదారి ఇలా...

'యాప్' వినియోగిద్దాం... సమస్యలు తరిమేద్దాం



స్వచ్ఛ సర్వేక్షన్ యాప్

12 గంటల్లో పరిష్కారం


జ్వలించాలి చైతన్యం నిరంతరం

న్యూస్‌టుడే, సిద్దిపేట

స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే... పురపాలకాలు, నగర పంచాయతీలు పరిశుభ్రత విషయంలో పోటీ పడాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు కేటాయిస్తూ ప్రోత్సహిస్తోంది. అధికారులు సైతం పోటీలో ముందుండాలనే తపనతో నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ పోటీలోని అంశాల్లో 'స్వచ్ఛ యాప్' వినియోగం ఒకటి. మొత్తం 4,000 మార్కులుండగా యాప్ వినియోగానికి 300 మార్కులు కేటాయించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు ఏదైనా సమస్యను పంపితే దానిని 12 గంటల్లోగా పరిష్కరించాలి. పరిష్కరించిన విధానంపై ప్రజలు వారి స్పందన తెలియజేయాలి. కేవలం పోటీ కోసం అనుకోకుండా యాప్‌ను ప్రజలు సమర్థంగా వినియోగించుకోగలిగితే పురపాలకాలు, నగర పంచాయతీల్లో సమస్యలన్నవే కనిపించవు.

'స్వచ్ఛత యాప్‌ను వినియోగిద్దాం...పారిశుద్ధ్య సమస్యలు తరిమేద్దాం' అనేది పుర ప్రజల్లో నిత్యమంత్రంగా మారాలి. ఈ అంశంపై నిరంతరం చైతన్యం జ్వలించాలి. యాప్ ద్వారా దృష్టికొచ్చిన సమస్యలను నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలనే తపన అధికారుల్లో జ్వలించాలి. దాన్ని పక్కాగా అమలు చేయాలి. ఇవన్నీ సవ్యంగా జరిగితే పురపాలనలో ప్రజల్లో నమ్మకం పెరగడంతో పాటు పట్టణం మరింత స్వచ్ఛంగా మారుతుంది. సిద్దిపేట పట్టణం 2017లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో జాతీయ స్థాయిలో 45వ ర్యాంకు సాధించింది. 2018లోనూ ఈ పోటీలో తలపడుతోంది. ఇందులో భాగంగా యాప్ వినియోగ ప్రగతిపై ఈ నెల 31 వరకు అంచనా వేయనున్నారు. దాని ఆధారంగా మార్కులు కేటాయిస్తారు. పోటీలో మేటిగా నిలవాలంటే యాప్ విస్తృతంగా వినియోగించాలి. ఇది అంగీకరించాల్సిందే...! కానీ ఈ చైతన్యం సర్వేతో ఆగిపోకుండా నిరంతరం జ్వలించాలి. పారిశుద్ధ్య సమస్య పట్టణంలో ఎక్కడ కనబడ్డా చరవాణిలోని స్వచ్ఛత యాప్‌తో ఛాయాచిత్రం తీసి బల్దియా అధికారులకు పంపడం ప్రజలకు అలవాటుగా మారాలి. 12 గంటల్లోగా దాన్ని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇది నిరంతరాయంగా జరిగితే స్వచ్ఛతలో పట్టణ స్వరూపం మరింతగా మారుతుంది. ప్రస్తుతం యువత, మహిళ, ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు ప్రతి ఒక్కరి చేతిలో చరవాణి ఉంది. వీరిలో అధిక శాతం అంతర్జాలం వినియోగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో పట్టణంలో ఎక్కడ పారిశుద్ధ్యం సరిగా లేకున్నా ఛాయాచిత్రం తీసి యాప్ ద్వారా క్షణాల్లో పంపించవచ్చు. దీని వల్ల అది మెరుగుపడి ఆరోగ్యవంతమైన పట్టణ నిర్మాణానికి అడుగులు పడతాయి. ఈ చైతన్యం జనంలో రావాల్సిన అవసరం ఉంది.

3881 సమస్యల పరిష్కారం



సిద్దిపేట పట్టణ జనాభా 1.31 లక్షలు. దాదాపు లక్ష చరవాణిలు ఉన్నట్లు అంచనా. ఇప్పటి వరకు కేవలం 2,495 మంది ప్రజలు మాత్రమే 'స్వచ్ఛత ఎంఓహెచ్‌యూఏ' యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. దీంట్లో 1,251 మంది మాత్రమే వినియోగిస్తున్నారు. మిగిలిన 1,244 మంది వినియోగించడం లేదు. ఇప్పటివరకు 3,922 సమస్యలు యాప్ ద్వారా అధికారుల దృష్టికి రాగా దీంట్లో 3,881 పరిష్కరించారు. వీటిల్లో 3,816 సమస్యలు 12 గంటల వ్యవధిలోగా పరిష్కారం కావడం విశేషం. ఇక 2269 మంది వారి స్పందనను తెలియజేశారు. 2094 మంది సంతృప్తి, 175 మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలినవారు కూడా గూగుల్ ప్లేస్టోర్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసి వినియోగించాల్సిన అవసరం ఉంది. అలా చేస్తే సిద్దిపేట మరింత స్వచ్ఛ పట్టణంగా మారుతుంది.

అధికారుల దృష్టికి తేవాల్సినవి...

రహదారులపై జంతువుల కళేబరాలు, చెత్త బుట్టలు శుభ్రం చేయకపోవడం, కాలువల్లో మురుగు పేరుకుపోవడం, చెత్త బండి రాకపోవడం, రహదారులు శుభ్రంగా లేకపోవడం, రహదారులపై చెత్త పేరుకుపోవడం, సులభ్ కాంప్లెక్స్‌లు శుభ్రంగా లేకపోవడం, విద్యుత్ సదుపాయం లేకపోవడం, నీరు, పారిశుద్ధ్య సమస్యలెవైనా యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఈ నెల 31తో సర్వేలో దీనికి మార్కులు కేటాయించే ప్రక్రియ పూర్తవుతుంది. కేవలం అప్పటి వరకు మాత్రమే దీన్ని వినియోగించి ఆ తర్వాత వదిలేస్తే నిజమైన లక్ష్యానికి గండిపడుతుంది. కాబట్టి పాలకవర్గం, అధికారులు ఈ అంశంపై నిరంతర చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలు కూడా విస్తృతంగా వినియోగించాలి. అప్పుడే పట్టణం నిత్యం స్వచ్ఛంగా కనిపిస్తుంది.


సమస్యలెన్నో: కాళ్లకుంట కాలనీలో రహదారిపై మురుగు


హౌజింగ్‌బోర్డులో రహదారి పక్కన చెత్త

నేటి కోసం... మేటి సంకల్పం

సూక్తులతో చైతన్యం ● బ్రహ్మకుమారీస్ సంస్థ వినూత్న కార్యక్రమం

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

ప్రస్తుత తరుణంలో మనుషుల్లో పెరుగుతున్న నిరాశావాదం విపరీత పోకడలకు దారి తీస్తోంది. నిరాశవహ దృక్పథం చెడువైపుగా ప్రేరేపిస్తోంది. శక్తి, సామర్థ్యాలను గుర్తించక క్షణికావేశానికి లోనవుతున్న సందర్భాలు అనేకం. ఈ నేపథ్యంలో బ్రహ్మకుమారీస్ సంస్థ 'నేటి కోసం మేటి సంకల్పం' పేరిట ప్రజలను చైతన్యం చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, జనంతో రద్దీ ఉండే ప్రాంతాల్లో చైతన్య సూక్తులతో ఆశావహ దృక్పథం వైపు ప్రేరేపించేలా సన్నద్ధమైంది. మంచి వైపు ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచేలా కృషి చేసేందుకు నడుం బిగించింది. ఈ సందర్భంగా ఆ విశేషాలపై 'న్యూస్‌టుడే' కథనం..

బ్రహ్మకుమారీస్ సంస్థ సిద్దిపేటలో ఏళ్లుగా కొనసాగుతోంది. సుమారు వంద మంది సభ్యులుగా ఉన్న ఈ సంస్థ వివిధ కార్యక్రమాలతో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే 'నేటి కోసం మేటి సంకల్పం' పేరిట జిల్లా కేంద్రం సిద్దిపేటలో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలను ఎంచుకొని ఆయాచోట్ల బోర్డులను ఏర్పాటు చేశారు.



వివిధ సూక్తులు

వాటిలో రోజువారీగా సూక్తులు, చైతన్య నినాదాలు ప్రదర్శించనున్నారు. ఏడాదిపాటు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగనుంది. ఈ క్రమంలో స్థానిక ఆర్డీవో, మున్సిపల్, తహసీల్, రిజిస్ట్రేషన్, విద్యుత్తు కార్యాలయాలు, వన్‌టౌన్ పోలీసు ఠాణా, జిల్లా ఆసుపత్రి, పాతబస్టాండ్, గ్రంథాలయం తదితర చోట్ల బోర్డులను ఏర్పాటు చేశారు. వాటిల్లో రోజువారీగా ప్రజలకు కనిపించేలా సూక్తులు మార్చనుండటం విశేషం. రోజుకో సూక్తి మార్చుతూ స్ఫూర్తి కలిగించనున్నారు. కార్యక్రమంలో భాగంగా రెండో దశలో విద్యా సంస్థలు, ఆసుపత్రులు, మరిన్ని రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో ఈ కార్యక్రమం అమలయ్యేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ మేరకు బ్రహ్మకుమారీస్ జిల్లా శాఖ ప్రతినిధి సోదరి భవాని నేతృత్వంలో కృషి చేస్తున్నారు.

సకారాత్మకంగా ఆలోచించాలి

వ్యక్తుల్లో సకారాత్మక ఆలోచనలను పెంపొందించేడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పోటీ వాతావరణంలో ఒత్తిడి ఎదుర్కొంటున్న వారు ఆశావహ దృక్పథంతో ఆలోచించేలా ఈ సూక్తులు ఆలోచింపజేయనున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. సూక్తులతో ప్రేరణ కలగడమే కాక ఆలోచనా విధానం మారుతుందని పేర్కొంటున్నారు. ఈ మేరకు సంబంధింత సూక్తులను హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో తయారు చేయించి ఏడాదికి సరిపడా ప్రచురితం చేయించారు. ప్రజా చైతన్యమే ధ్యేయంగా 'నేటి కోసం మేటి సంకల్పం' నిరంతరం కొనసాగిస్తామని వెల్లడిస్తున్నారు.


బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, సభ్యులు


బాహ్యవలయ రహదారి

సిద్దిపేట బాహ్యవలయ రహదారిని ఆనుకొని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం విస్తృతంగా సాగుతోంది. వీటిని ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ఈ స్థలాల పరిరక్షణతో పాటు కొత్త అభివృద్ధి కేంద్రాలు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా పటిష్ట ప్రణాళిక రూపొందించి దాన్ని అమలు చేస్తున్నారు. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

బాహ్యవలయం... అభివృద్ధి నిలయం

చురుగ్గా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం

న్యూస్‌టుడే, సిద్దిపేట

పట్టణంలోని సర్వే నెం. 1340లో వంద ఎకరాలకు పైగా ప్రభుత్వ, అసైన్డ్ భూమి ఉండేది. దాంట్లో సింహభాగం అన్యాక్రాంతమైంది. దీన్ని గుర్తించిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఈ సర్వే నంబర్‌తో పాటు మిగిలిన వాటిల్లోనూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు నడుంకట్టారు. వీటిల్లో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల భవన నిర్మాణాలు చేపట్టాలని ప్రణాళిక తయారు చేశారు. దీంట్లో భాగంగా బాహ్యవలయ రహదారిని ఆనుకుని సర్వే నెం.1340లో రూ.35 లక్షలతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మించారు. రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో ఉపాధ్యాయభవన్, రూ.2 కోట్లతో హజ్‌హౌజ్ నిర్మిస్తున్నారు. వీటి పనులు తుది దశకు చేరాయి. ఇవి ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. ఇదే సర్వే నంబర్‌లో రూ.2 కోట్లతో ఆర్‌అండ్‌బీ కార్యాలయం, రూ.కోటితో జిల్లా గ్రంథాలయం, రూ.5 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గోల్కొండ షోరూంతో పాటు జగ్జీవన్‌రామ్ భవన పనులు కూడా నడుస్తున్నాయి. ఇక సర్వే నం. 1340, 1342, 1343లో ఎకరం విస్తీర్ణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇక్కడ రూ.1.30 కోట్లతో క్యాంపు కార్యాలయం నిర్మించారు. ఇది కూడా ప్రారంభానికి సిద్ధం అవుతోంది. సర్వే నెం.1340లో రూ.5 కోట్లతో ఎస్‌బీఐ, రూ.కోటితో ఏపీజీవీబీ, రూ.10 కోట్లతో ఆంధ్రాబ్యాంకు శిక్షణ సంస్థ, రూ.6 కోట్లతో ఆయూష్ ఆసుపత్రి, రూ.6 కోట్లతో ఎల్ఐసీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించారు. వీటి పనులు షురూ కానున్నాయి. ఇక ఎన్సాన్‌పల్లి చౌరస్తా వద్ద బాహ్యవలయ రహదారి ఆనుకొని ఉన్న కోమటిచెరువును రూ.20 కోట్లతో సుందరీకరించారు. మరో రూ.25 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రహదారికి సమీపంలోనే రూ.137 కోట్లతో ప్రతిపాదిత ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలు నిర్మిస్తున్నారు. నమునా వైకుంఠధామం, స్మృతివనం వంటివి కూడా దీని పరిధిలోకే వస్తాయి. ఇదే క్రమంలో బాహ్యవలయాన్ని రూ.50 కోట్లతో విస్తరించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, కొత్త అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా ఈ ప్రక్రియ చేపట్టారు. భవిష్యతులో ప్రజారవాణావ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రజలకు కూడా ఇది సౌకర్యవంతంగా మారనుంది.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తోన్న లేఅవుట్

నగరంలోని జేఎన్‌టీ యూహెచ్ అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న ఒక ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులపై సర్వే చేయగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

చరవాణిని తరగతిలో వినియోగించారా?

ఎ. వినియోగించిన వారు: 60శాతం

బి. వినియోగించలేదు: 30శాతం

సి. అప్పుడప్పుడు వినియోగిస్తాను: 10శాతం

ఎప్పుడెప్పుడు చరవాణి వినియోగిస్తారు?

ఎ. ఖాళీగా ఉండి బోర్ కొట్టినప్పుడు: 60 శాతం

బి. కాలక్షేపం కోసం: 20శాతం

సి. అవసరమైనప్పుడే: 20శాతం

చరవాణుల్లో నెట్ వినియోగం

ఎ. వినియోగించే వారు: 72శాతం

బి. నెట్ సౌకర్యం లేదు: 28శాతం

చదువులపైనా తీవ్ర ప్రభావమంటున్న నిపుణులు

విద్యార్థులు.. చరవాణులకు బందీలు!



- ఎప్పుడూ ఆన్‌లైన్‌లోనే..
- తరగతి గదినుంచే సంక్షిప్త సందేశాలు
- వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లోనే నిత్యం నిమగ్నం

ఈనాడు, హైదరాబాద్

చాలామంది విద్యార్థులు చరవాణులను అతిగా వినియోగిస్తూ వాటికి బందీలుగా మారుతున్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. తరగతి గదుల్లో ఉండి కూడా కొందరు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నారు. డిగ్రీ, పీజీ విదార్థుల్లో 70 నుంచి 80శాతం మంది చేతుల్లో చరవాణులు ఉంటున్నట్లు సమాచారం. వీరిలో సగంమంది నిత్యం వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటున్నారు. కొందరైతే వీడియో గేమ్‌లు ఆడుతూ, చిత్రాలు చూస్తూ, పాటలు వింటూ గడుపుతున్నారు. చరవాణుల వినియోగానికి అలవాటుపడి చదువుపై శ్రద్ధ పెట్టట్లేదని వారి తల్లిదండ్రులే మానసిక నిపుణులకు వివరిస్తున్నారు. ఈ రుగ్మతనుంచి తమ పిల్లలను ఎలా బయటపడేయాలని అడుగుతున్నారు. మానసిక నిపుణుల వద్దకు వస్తున్న కేసుల్లో ఈ తరహా ఎక్కువగా ఉంటున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

నిత్యం చాటింగ్‌ల్లోనే..



తరగతి గదిలో ఉన్నప్పుడు చాలామంది విద్యార్థులు పుస్తకాలు పెట్టుకొనే బల్లల కింద చరవాణులు పెట్టుకొని సంక్షిప్త సందేశాలు, వాట్సాప్‌లలో చిత్రాలు పంపిస్తున్నట్లు అధ్యాపకులు గుర్తిస్తున్నారు. కొందరు అధ్యాపకులు ఇలాంటి వారిని తరగతి గదినుంచి బయటకు పంపిస్తున్నారు. మరికొందరు ఏవీ పట్టించుకోకుండా బోధన పూర్తి చేసి వెళ్లిపోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. విధుల్లో ఉన్న అధ్యాపకులు చరవాణులను వినియోగించకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటున్నాయి. విద్యార్థుల విషయంలో కూడా ఆయా విద్యాసంస్థలు చరవాణుల వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నిబంధనలను చాలామంది విద్యార్థులు పెద్దగా పట్టించుకోవట్లేదనే ఆరోపణలున్నాయి.

ఓ సంస్థ అధ్యయనం ప్రకారం...



- పట్టణాలు, నగరాల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులు 80 శాతం మంది చరవాణులను విపరీతంగా వినియోగిస్తున్నారు.
- గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులు 50 నుంచి 60 శాతం ఉపయోగిస్తున్నారు.
- కొందరు తిండితిప్పలు మానేసి అదేపనిగా ఆన్‌లైన్‌లో ఉంటున్నారు.
- సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా పంపించడం కొందరికి అలవాటుగా మారింది.
- వీడియో గేమ్‌లు ఆడుతూ, చాటింగ్ చేస్తూ, చిత్రాలు చూస్తూ ఎక్కువ సమయం గడపడం చేస్తున్నారు.
- ఒంటరితనంతో ఉన్న వారు మరింత ఎక్కువగా చరవాణులకు దగ్గరవుతున్నారు.

ఇలాగైతే భవిష్యత్తు అంధకారం

విద్యార్థులకు ప్రతిక్షణం ఎంతో విలువైనది. దీనిని వృథా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుంది. చరవాణులతో అధిక సమయం గడిపితే వచ్చే నష్టాన్ని కుటుంబ సభ్యులు వివరించాలి. రూ.కోట్లు వెచ్చించినా దొరకనిది సమయం అనే విషయాన్ని పిల్లలకు తెలియజెప్పాలి. కాలాన్ని ఎలా వినియోగించాలనేది విద్యార్థులే ఒక ప్రణాళికను తయారుచేసుకోవాలి. అది అమలవుతోందా? లేదా? అనేది రోజూ పరిశీలించుకోవాలి. తల్లిదండ్రులు చరవాణులను పిల్లల ఎదురుగా ఎక్కువగా వినియోగించకూడదు. ఎక్కువ సమయం కుటుంబ సభ్యులందరూ గడిపేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

–సుధీర్‌కుమార్, మానసిక వికాస నిపుణుడు

నష్టాలు ఇవీ..

- కళ్లపై విపరీతమైన ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు.
- నిత్యం చాటింగ్ చేస్తే వేళ్ల నొప్పులతో బాధపడాల్సివస్తుంది కొంతకాలానికి వేళ్లు పట్టుతప్పుతాయి.
- పాటలు వింటూ వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.
- తరగతి గదుల్లో చెప్పే పాఠాలపై ఏకాగ్రత పెట్టలేరు.
- విలువైన సమయం వృథా అవుతుంది. భవిష్యత్తుపై ఈ ప్రభావం పడుతుంది.
- ఆశయ సాధనకు ఆమడదూరంలో ఉండిపోతారు. పాఠ్యాంశాలపై ఏకాగ్రత కొరవడుతుంది.
- బంధువులు, తల్లిదండ్రులతో సంబంధాలు సన్నగిల్లుతాయి.

సూచనలు ఇవీ..

- విద్యార్థులకు అవసరమైతే తప్ప చరవాణులను కొనివ్వవద్దు.
- నెట్ సౌకర్యం..కుటుంబ యజమాని చరవాణికి మాత్రమే ఉండేలా చూసుకోవాలి.
- పిల్లలు ఎంత సమయం దేనికి కేటాయిస్తున్నారో తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలి.
- విలువైన సమయం వృథాచేస్తే లక్ష్యసాధనకు దూరమవుతారనే విషయాన్ని వారికి తల్లిదండ్రులే వివరించాలి.
- ఎక్కువ సమయం చరవాణులతో గడిపేవారిని దీనినుంచి క్రమంగా బయటకు వచ్చేలా చేయాలి. రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే వినియోగించేలా ప్రణాళిక రూపొందించి అమలుచేసేలా చూడాలి.
- తరగతి గదుల్లో చరవాణి వినియోగించవద్దని వివరించాలి.
- పిల్లలను ఒంటరిగా ఉంచవద్దు. కుటుంబసభ్యులు వారికి సన్నిహితంగా ఉండాలి.



నిపుణులు కావలెను



రోగిని పరీక్షిస్తున్న ఆసుపత్రి డైరెక్టర్ డా.జయలత

- త్వరలో అందుబాటులోకి ఆధునిక ఆపరేషన్ థియేటర్లు
- ఎంఎన్‌జేకు మరింత మంది సిబ్బంది అవసరం
- నియామకాలు చేపడతాం: డాక్టర్ జయలత

ఈనాడు, హైదరాబాద్

పేద కేన్సర్ రోగులకు ఉచిత చికిత్సలు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎంఎన్‌జేకు పెద్ద సంఖ్యలో నిపుణుల అవసరం ఉంది. నిత్యం వందల సంఖ్యలో కేన్సర్ రోగులకు లక్షల ఖరీదైన వైద్యం అందిస్తున్న ఈ దవాఖానాలో త్వరలో అదనపు భవనం కూడా అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రత్యేకంగా ఏడు వరకు ప్రత్యేక శస్త్ర చికిత్స థియేటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అదనపు సంఖ్యలో మెడికల్ అంకాలజిస్టులు, సర్జికల్ అంకాలజిస్టులతోపాటు టెక్నీషియన్లు, ఇతర పారామెడికల్ సిబ్బందితోపాటు నాలుగో తరగతి సిబ్బంది సేవలు అవసరం ఉంది. కొత్త నియామకాల కోసం ఇప్పటి నుంచే ఆసుపత్రి ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించినట్లు ఎంఎన్‌జే డైరెక్టర్ డాక్టర్ ఎన్.జయలత తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద కేన్సర్ రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రి పెద్ద దిక్కుగా ఉంది. ప్రస్తుతం రోజూ 500 మంది వరకు ఔట్ పేషెంట్లు చికిత్స కోసం వస్తుంటారు. మరో 450 మంది వరకు ఐపీ సేవలు అందిస్తుంటారు. వీరేకాక సమీక్ష కోసం మరో 200-300 రోగులు విచ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విపరీతంగా ఆసుపత్రిపై ఒత్తిడి పెరుగుతోంది. కేవలం రేడియషన్ చికిత్స కోసం సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఈ ఆసుపత్రికి వచ్చే రోగులు మాత్రమే కాకుండా.. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ తదితర ప్రభుత్వ దవాఖానాల నుంచి వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఎంఎన్‌జేను ఆశ్రయిస్తుంటారు. దీంతో అన్ని విభాగాలపై ఒత్తిడి పెరుగుతోంది. టెక్నీషియన్లు, నాలుగో తరగతి సిబ్బందికి సంబంధించి ఇప్పటికీ కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. వేర్వేరు కారణాలతో ఒకేసారి ఇద్దరు ముగ్గురు స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్లు సెలవులు పెట్టిన సందర్భాల్లో ఆ భారం ఇతరులపై పడుతోంది. త్వరలో రానున్న ప్రత్యేక థియేటర్లకు పది మంది శస్త్ర చికిత్సలు నిపుణులు అవసరం ఉంది. మరో 80 మంది వరకు పారామెడికల్ సిబ్బంది నియమించాలి. త్వరలో పెట్‌సీటీ, సైబర్‌నైఫ్ ఆధునిక యంత్రాలు రానున్న నేపథ్యంలో 20-30 టెక్నీషియన్లు, 50 మంది వరకు నాలుగో తరగతి సిబ్బంది అదనంగా కావాలని అధికారులు చెబుతున్నారు. కొత్త భవనం వచ్చేలోపు నియామకాలు పూర్తి చేస్తామని డైరెక్టర్ డాక్టర్ జయలత వివరించారు.

ఇదీ రోగుల లెక్క...

రోజూ ఓపీ	500
ఐపీ చికిత్సలు	450
రేడియన్ చికిత్స(సిట్టింగులు)	400-500
కీమోథెరపీలు	300
వివిధ రకాల పరీక్షలు	1000
సీటీస్కాన్‌లు	40
ఎంఆర్ఐ పరీక్షలు	20
మెమెగ్రామ్	10-20
అల్ట్రాసౌండ్	50-60
బోన్‌మ్యారో టెస్టులు	10-15



రూ.లక్షల విలువైన వైద్యం...

ప్రస్తుత రోజుల్లో కేన్సర్‌కు వైద్య చికిత్సలు అంటే మాటలు కాదు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరితే రూ.లక్షలు వదిలించుకోవాల్సిందే. ఎంఎన్‌జే ద్వారా మాత్రం పేద ప్రజలకు రూ.లక్షల విలువైన వైద్యం ఒక పైసా ఖర్చు లేకుండా అందిస్తున్నారు. కేన్సర్ చికిత్సలో రేడియన్ ప్రక్రియ కీలమైనది. అయితే ట్రూబీమ్ యంత్రం వచ్చిన తర్వాత ఈ పని చాలా సులువు అయింది. గతంలో 20-30 సిటింగ్స్‌లో పూర్తి చేస్తే...ట్రూబీమ్ యంత్రంపై 5-6 సిట్టింగ్‌ల్లోనే చికిత్స అందిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఎలాంటి ప్రభుత్వ కార్డులు లేని వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇక్కడ చికిత్స అందిస్తుండటం విశేషం.

చెత్తకుప్పలో.. చందన పరిమళం



● పాతబస్తీ కిషన్‌బాగ్‌లో ఉద్యానవనం
● భారీ డంపింగ్‌యార్డు స్థానంలో బల్దియా అభివృద్ధి
● రూ.6 కోట్లతో 120 కాలనీలకు ఆహ్లాదం

‘‘రాజేంద్రనగర్ నుంచి మొదలుపెడితే రోడ్డుకు ఇటువైపు అత్తాపూర్, బహదూర్‌పుర, పురానాపూల్ తదితర ప్రాంతాల్లో ఒక్క పార్కు లేదు. సేద తీరాలంటే నెహ్రూ జంతు ప్రదర్శనశాల ఒక్కటే దిక్కు. లేదంటే ఇతర ప్రాంతాలకు వెళ్లాలి. కుటుంబంతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టం. కిషన్‌బాగ్ పార్కుతో ఆ లోటు తీరినట్లయింది. చుట్టూ ఉన్న 120 కాలనీల్లోని పదివేల కుటుంబాలకు ఈ ఉద్యానవనం ఉపయోగపడుతుంది.’’

– ‘ఈనాడు’తో కిషన్‌బాగ్‌వాసులు

ఈనాడు, హైదరాబాద్

నిర్వహణ కొరవడి ఉద్యానవనాలు చెత్తకుప్పలుగా మారుతుంటే.. పాతబస్తీలోని అతిపెద్ద డంపింగ్ యార్డు అధికారుల చొరవతో పచ్చనివనంగా రూపుదిద్దుకుంటోంది.. ఒకప్పుడు ఆ దారిలో వెళ్తుంటే ముక్కు మూసుకొని పోవాల్సిందే.. జంతు వ్యర్థాలు, చెత్తతో నిండి ఉండేది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ఇప్పుడా దుస్థితి లేదు. చెత్తకుప్పలు మాయమయ్యాయి. సుందరమైన ఉద్యానవనానికి తుది మెరుగులు అద్దుతున్నారు. పారిజాతం, గంధపు చెట్లు సుగంధ పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఆహ్లాదకర వాతావరణంతో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

కాలక్రమంలో... మహానగరంలో పాతబస్తీది ప్రత్యేక చరిత్ర. నిజాం పాలనలో మూసీ పరివాహక ప్రాంతాలన్నీ అందమైన వనాలుగా ఉండేవి. ఫౌంటెయిన్లు, కళాకృతులు, అద్భుతమైన నిర్మాణాలతో విదేశీయులూ ఆశ్చర్యపడేలా అప్పటి పాలకులు పార్కులను అభివృద్ధి చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఉస్మానియా ఆస్పత్రి, హైకోర్టు భవనం నుంచి ఫలక్‌నుమా వరకు ఆ రోజుల్లో లెక్కకు మించిన వనాలు నిర్మించారు. కాలక్రమంలో కొన్ని ఆక్రమణలకు గురికాగా.., మరికొన్ని మురికివాడలు, చెత్తకుప్పల్లా మారాయి. ఈ నేపథ్యంలో కిషన్‌బాగ్‌లోని ఐదెకరాల డంపింగ్ యార్డును జీహెచ్ఎంసీ అన్ని వసతులున్న పార్కుగా మార్చడం స్థానికులను ఆనందానికి గురిచేస్తోంది.

వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు..

– శ్రీనివాసరెడ్డి, జోనల్ కమిషనర్, దక్షిణమండలం



ఈ వనం ఏర్పాటు చేసిన స్థలం ఒకప్పుడు పెద్ద గుంత. మాంస, నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండి కొండ మాదిరి తయారైంది. ఇక్కడే కొందరు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేవారు. వీరి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా.. అందరిని ఒప్పించి స్థలాన్ని శుభ్రం చేశాం. టన్నులకొద్దీ వ్యర్థాలను ఇతర ప్రాంతానికి తరలించాం. రూ.6 కోట్లతో అభివృద్ధి చేశాం. చుట్టూ 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించాం. పిల్లలు ఆడుకునే సామగ్రి, వేడుకల నిర్వహణకు ఓపెన్ గ్యాలరీ, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం.





రైలు నిలయం ఆవరణలో కొనసాగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం

మనసు పెట్టారు.. మార్గం దొరికింది..

● రైలు నిలయంలో విభిన్నంగా ఇంకుడు గుంతలు
● జల సంరక్షణకు కొత్త పాఠాలు

ఈనాడు, హైదరాబాద్

ఇంకుడు గుంతల తవ్వకం కేవలం వర్షాకాలానికి ముందు చేసే కసరత్తుగానే భావించడం లేదని చెబుతోంది దక్షిణ మధ్య రైల్వే. ఏడాదిపొడవునా జల సంరక్షణ చర్యలపై దృష్టి సారిస్తోంది. తాజాగా నగరంలోని రైలు నిలయం ఆవరణలో వినూత్నంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలే ఇందుకు నిదర్శనం. స్థలం కొద్దిగానే ఉంది.. ఎక్కడ తవ్వుతామని ప్రశ్నించే వారికి తగిన జవాబు ఇస్తోంది. ఉన్న స్థలంలోనే వాన నీటిని ఇంకించే విధానాన్ని కళ్లకు కడుతోంది. ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తోంది.

నిర్మాణం ఇలా...: ఆవరణలో రాకపోకలు సాగే ప్రధాన మార్గంలో ఇంకుడు గుంతలు బయటకు కనబడకుండా నీటిని భూమిలోకి పంపే ఏర్పాట్లు చేశారు. 10 అడుగుల నిలువు, 6 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు గుంతలు తీసి.. శాస్త్రీయంగా ఇసుక, రాళ్లు పొరలుగా పరిచి.. రెండు అడుగుల గుంత ఉండేలా నిర్మించారు. తర్వాత దానిపై బలమైన ఇనుప రాడ్లను అమర్చి.. వాటిపైన సిమెంటు పలకలను రహదారికి సమాంతరంగా వేశారు. రోడ్డు కింద గుంత ఉన్న ఆనవాళ్లే లేకుండా చేశారు. ఇలా 258 చదరపు మీటర్ల మేర తాజాగా ఇంకుడు గుంతలను నిర్మించారు.

వాడిన నీటిని పార్కులకు..

సికింద్రాబాద్‌లోని ‘రైలు నిలయం’ పర్యావరణహిత భవనంగానూ పేరు తెచ్చుకుంది. 8.71 ఎకరాల విస్తీర్ణంలోని కార్యాలయ ఆవరణలో పలుచోట్ల ఇంకుడు గుంతలతో.. వర్షపు



నీటిని భూగర్భానికి మళ్లిస్తున్నారు. వాడిన నీటిని.. నాలాల్లోకి పంపించకుండా.. ప్రతి రోజు 50 వేల లీటర్లని మొక్కలకు, పార్కులకు వినియోగిస్తున్నారు. అందుకే సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ-భారత పర్యావరణ భవనాల మండలి) వారి ప్రతిష్ఠాత్మక ‘గ్రీన్ బిల్డింగ్ - గోల్డ్ రేటింగ్ అవార్డు’ సొంతమైంది.

ఎటు చూసినా పచ్చదనం..

మహావృక్షాలు.. పూల మొక్కలతో పార్కులు, భవనంపైనా పూలవనం.. కార్యాలయంలో ఎక్కడికక్కడ కుండీల్లో మొక్కలు ఇలా ఎటు చూసినా పచ్చదనంతో.. స్వచ్ఛమైన గాలి రైలు నిలయం సొంతం. 8.71 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయంలో 27.5 శాతం మేర పార్కులున్నాయి. ఇక భవనంలో ఉన్న కుండీల్లోని మొక్కలనూ కలుపుకొంటే మొత్తం పచ్చదనం 46 శాతంగా నమోదైంది. సూర్యకాంతిని ఒడిసి పట్టి.. భవనంలోకి ప్రతిబింబాల ద్వారా వెలుగులు ప్రసాదించే మొట్టమొదటి కార్యాలయంగానూ ఇది పేరుగాంచింది. భవనం పైకప్పు అంతా సౌరపలకలతో నిండిపోయి కనిపిస్తుంది. వీటి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తుతో ఏటా రూ. 13.02 లక్షలను ఆదా చేస్తున్నారు.



● ఠాణా చుట్టూ తిరిగే పనిలేదు
● మహిళల ఫిర్యాదులు... గృహహింస కేసుల సత్వర పరిష్కారం
● 90 రోజుల్లో నిందితులపై అభియోగ పత్రాలు

‘‘2016లో నమోదైన కేసుల్లో విచారణ, పరిష్కారానికి 190 రోజులు పట్టగా... 2017లో 87 రోజుల్లో కేసు విచారణ ప్రక్రియను ముగించి న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పించాం. భవిష్యత్తులో విచారణ రోజులను మరింత తగ్గించేందుకు ప్రణాళికను అమలు చేయనున్నాం.’’

– అవినాశ్ మహంతి, డీసీపీ

ఫిర్యాదులు... కేసులు (2017)

● ఫిర్యాదులు... 922
● కౌన్సెలింగ్‌తో పరిష్కారం... 386
● ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రంలో ఫిర్యాదులు.. 286
● నమోదైన కేసులు... 250

ప్రదక్షిణలొద్దు!

ఈనాడు, హైదరాబాద్

నగరంలోని మహిళా పోలీస్ ఠాణాకు నిత్యం పదుల సంఖ్యలో బాధితులు వస్తూనే ఉంటారు. వేధింపులు, చిత్రహింసలు... ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు యువతులు, గృహిణులు, వారి కుటుంబ సభ్యులు వచ్చి పోలీసులను కలుస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమయ్యే సరికి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. నిందితులు తప్పించుకుని పోవడం, సాక్షులు పోలీస్ ఠాణాకు వచ్చేందుకు ఇష్టపడక పోవడంతో కేసుల విచారణ, పరిష్కారం నెలల తరబడి కొనసాగుతోంది. బాధితుల ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు 498ఏ కేసుల్లో సాధ్యమైనంత వేగంగా కేసులను పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే కార్యాచరణ ప్రారంభించడంతో ఏడాదిలో మార్పులు కనిపించాయి. సీసీఎస్, బేగంపేట మహిళా పోలీస్ ఠాణాల్లో 90 రోజుల్లో నిందితులపై న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు సమర్పిస్తున్నారు.

సుప్రీం మార్గదర్శకాలు... ఆలస్యం

భార్యాభర్తల గొడవలు, 498ఏ కేసుల్లో సుప్రీంకోర్టు కొద్దినెలల క్రితం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. భార్యాభర్తలు పోలీస్ ఠాణాల్లో ఫిర్యాదులు చేయగానే... కేసులు నమోదు చేస్తే వారి కాపురాలు విచ్ఛిన్నమయ్యే అవకాశాలున్నాయని... దీన్ని నివారించేందుకు మూడుసార్లు భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొంది. అప్పటి నుంచి పోలీస్ అధికారులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, భరోసా కేంద్రంలో మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలు సహజమని, కలిసి ఉండటం వల్ల పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ప్రతి కౌన్సెలింగ్‌లో చెబుతున్నారు. మూడుసార్లు కౌన్సెలింగ్ చేసినా అభిప్రాయాలు మార్చుకోని దంపతులను మళ్లీ పోలీస్ ఠాణాకు పంపుతున్నారు. అప్పుడు పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. దర్యాప్తు చేసేటప్పుడు వివిధ కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.

90 రోజుల్లో అభియోగ పత్రాలు

బేగంపేట మహిళా పోలీస్ ఠాణాలో భార్యాభర్తల కేసుల దర్యాప్తు, విచారణ ప్రక్రియలో మార్పులు తీసుకురావాలని డీసీపీ సుమతి మహిళా పోలీస్ ఠాణా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎలాంటి సమస్యలతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వస్తున్నారు? భార్యాభర్తల మధ్య విభేదాలను కౌన్సెలింగ్‌లో పరిష్కరించవచ్చా? ఇద్దరూ ఎడముఖం... పెడముఖంగా మారేందుకు దారి తీసిన కారణాలేమిటి? అన్న అంశాలతో ఒక విశ్లేషణ పత్రాన్ని రూపొందించారు. బాధితులు ఫిర్యాదు చేయగానే... ఆ ఫిర్యాదు ఏ విభాగంలోకి వెళ్తుంది? ఏ స్థాయిలో వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలి? అని వెంటనే నిర్ధరణకు వస్తున్నారు. ఫిర్యాదు దశలోనే కేసులు కాకుండా కొన్నింటిని పరిష్కరిస్తున్నారు. భార్యభర్తల మధ్య ఏర్పడ్డ స్పర్థలను తొలగిస్తే కనీసం 30 శాతం ఫిర్యాదులు ప్రాథమిక దశలోనే తగ్గిపోతున్నాయని ఇన్‌స్పెక్టర్ జానకమ్మ తెలిపారు. ఇక నమోదైన ప్రతి కేసులో 90 రోజుల్లోపు న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పిస్తున్నామని వివరించారు.



JUNIOR INTER

Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?



Writer:
ANS Sankara Rao
Subject Expert

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\,nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\,nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1$. $\quad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\,H_2O_2 \rightarrow 2\,H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\,N_2$

$N_1 = \frac{V_2\,N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta\,G°$?

A: $\Delta\,G° = -2.303\,RTlog\,K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\,(g) + 3\,H_2\,(g) \rightleftharpoons 2\,NH_3\,(g)$

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\,(s) \rightleftharpoons CaO\,(s) + CO_2\,(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log[5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\,(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore$ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = p^k{}_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore$ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic A*l*Cl_3, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & A*l*Cl_3

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరఫున కేంద్రమంత్రి సురేష్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. అది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్ఠవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్చలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇది దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్నా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికరక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

> ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయి సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయి సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

హుర్రే! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజిన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంటే?


- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



దారి కనుక్కోండి!




సబ్జెక్ట్ ల్యాబ్ సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our
2. We [ ] with our
3. We [ ] with our
4. We [ ] with our
5. We [ ] with our

బింబా & బబ్లూ అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.రాయ్‌పూర్ కవలలేవి: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

'మత్స్యకార మహాగర్జనకు తరలిరావాలి'

సిద్దిపేట అర్బన్: మత్స్యకారులకు సరైన జీవనోపాధి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇస్తారి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం-సామాజిక అభివృద్ధి కోసం ఈ నెల 5న శంషాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మత్స్యకార మహాగర్జన కార్యక్రమ గోడపత్రికలను బుధవారం సిద్దిపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు గడిచినా మత్స్యకారుల జీవన స్థితిగతుల్లో ఎలాంటి మార్పులు లేవన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి రానున్న బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. సొసైటీల పరిధిలో గల చెరువుల్లో చేపలు చనిపోతే ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న శంషాబాద్‌లో నిర్వహించే సభకు మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు లింగం, కృష్ణ, యాదగిరి, నర్సయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌వోకు శుభాకాంక్షలు

సిద్దిపేట టౌన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లును జిల్లా ఎల్‌పీజీ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్‌కుమార్, డీలర్లు సోమయ్య, సతీశ్ తదితరులు ఉన్నారు.

జడ్పీ కార్యాలయ ఆవరణలో మందు పార్టీ

● 10 మందికి తాఖీదులు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో.. జడ్పీకి చెందిన ఓ ఉద్యోగి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత మందుపార్టీ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో బుధవారం చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై జడ్పీ సీఈవో రవి స్పందించారు. మందు పార్టీలో పాల్గొన్న 10 మందికి (జడ్పీ ఉద్యోగులు) తాఖీదులు జారీ చేశారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఝూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బగానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ०, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ०, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ०, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ०, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ०, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ०, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు



ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.

వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్ (ఆదిలాబాద్ వ్యవసాయం)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం-ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు, విజయ డెయిరీ, ఆదిలాబాద్



నాట్లు వేసేందుకు మడిని సిద్ధం చేస్తున్న రైతు



వరినారు సిద్ధం చేస్తున్న మహిళలు



నాట్లు వేస్తున్న మహిళలు

ఆశల.. కలవరింత

పాపన్నపేట మండల పరిధిలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇక్కడ ఎక్కువ మంది వరి సాగు చేస్తున్నారు. మండల కేంద్రం, సమీప గ్రామాల్లో వరి నారు సిద్ధం చేసుకుంటూ, దుక్కి దున్నుతూ, ఎరువులు చల్లుతూ, నాట్లు వేస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. భూమికి పచ్చని పందిరి వేసినట్లు వరి పొలాలు అటువైపు వెళ్లేవారిని ఆకట్టుకుంటున్నాయి. –న్యూస్‌టుడే, పాపన్నపేట

ఆసుపత్రికి మహిళా రోగుల తాకిడి

- నిత్యం 300 పైగా సాధారణ చికిత్సలకు రాక
- నెలకు 70 ప్రసవాలు



వరుస కట్టిన రోగులు



గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యురాలు రాజ్యలక్ష్మి

న్యూస్‌టుడే, నర్సాపూర్

నియోజకవర్గ, డివిజన్ కేంద్రమైన నర్సాపూర్‌లోని వంద పడకల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళా రోగులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ప్రసవాలు, శస్త్ర చికిత్సలకు వచ్చేవారి సంఖ్య కూడా అధికంగానే ఉంటోంది. సమస్యలను అధిగమిస్తూ మెరుగైన సేవలందించడానికి వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. కేసీఆర్ కిట్ పథకం ప్రారంభించాక రికార్డు స్థాయిలో ప్రసవాలు పెరుగుతున్నాయి. గతంలో 30 పడకలతో ఉన్న ఇక్కడి ప్రాంతీయ ఆసుపత్రిని వంద పడకలకు విస్తరించిన విషయం తెలిసిందే. కొత్తగా వైద్యులను నియమించకపోయినా అందుబాటులో ఉన్న వైద్యులతోనే మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడి ఆసుపత్రికి గతంలో వంద మంది వరకూ మహిళా రోగులు వచ్చేవారు. వీరిలో సుమారు 15-20 మంది వరకూ ఇన్‌పేషంట్లుగా చేరేవారు. ప్రస్తుతం ఆసుపత్రిని విస్తరించాక నిత్యం 300 వరకూ మహిళా రోగులు వివిధ గ్రామాల నుంచి సాధారణ వైద్య చికిత్సలకు వస్తున్నారు. వీరిలో సుమారు 50 మంది వరకూ ఇన్‌పేషంట్లుగా చేరుతున్నారు. నిత్యం ప్రసవాలు రెండు, మూడు జరుగుతున్నాయి. ఆసుపత్రిలో ఇద్దరు నిపుణులైన మహిళా వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. గతంలో వైద్య విధాన పరిషత్ తెలంగాణ రాష్ట్ర కమిషనర్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన స్థానికురాలైన డాక్టర్ వీణాకుమారి ప్రస్తుతం ఇక్కడి ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన సేవలందిస్తున్నారు. ఆమె అనుభవం కలిగిన నిపుణురాలైన మహిళా వైద్యురాలు కావడం రోగుల తాకిడి పెరగడానికి కారణంగా తెలుస్తోంది. స్థానికంగా ఆమె అందుబాటులో ఉంటున్నారు. నిత్యం సాధారణ చికిత్సలు కూడా చేస్తున్నారు. మరో మహిళా వైద్యురాలు రాజ్యలక్ష్మి కూడా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రత్యేకంగా గైనకాలజిస్టులు లేకపోవడంతో మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారు. స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించేవారు. ప్రస్తుతం ఏ చిన్న సమస్య వచ్చినా, ప్రసవాలకు, శస్త్రచికిత్సలకు ఇక్కడకు తరలివస్తున్నారు. ఇద్దరు మహిళా వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు.

వారంలో రెండు రోజులు...

వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారాల్లో గర్భిణులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో మహిళల సంఖ్య భారీగా నమోదవుతోంది. మాతా శిశు సంరక్షణ కార్డులతో తరలి వచ్చేవారు ఎక్కువగా ఉంటున్నారు. వచ్చిన వారిని పరీక్షించి వివరాలు అందులో నమోదు చేస్తున్నారు. ఒక్కో గర్భిణిని ప్రత్యేకంగా పరీక్షించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. వారానికి సుమారు వందమందికి పైగా గర్భిణులు తరలివస్తున్నారు. దీంతో ఆసుపత్రి రెండు రోజులు కిటకిటలాడుతోంది. 30 పడకల ఆసుపత్రి సమయంలో ప్రసవాలు నెలలో 10-20 వరకూ జరిగితే ప్రస్తుతం 70 వరకు జరుగుతున్నాయి. నిత్యం ఒకటి రెండు ప్రసవాలు చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

- వీణాకుమారి, మహిళా వైద్యురాలు

వంద పడకలకు విస్తరించాక ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు క్రమంగా అందుబాటులోకి వస్తున్నాయి. మహిళలకు అనేక సౌకర్యాలు కల్పించారు. ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం కూడా రోగుల సంఖ్య భారీగా పెరగడానికి కారణం.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి, 2, 2018 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

అన్నదాతల త్యాగాలు వెలకట్టలేనివి

సిద్దిపేట టౌన్: జిల్లాలో ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణానికి అన్నదాతలు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రికార్డుస్థాయిలో జిల్లాలో భూసేకరణ జరుగుతోందని జిల్లా పాలనాధికారి వెంకటరామరెడ్డి అన్నారు. సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జేసీ పద్మాకర్‌తో కలిసి బెజ్జంకి మండలం గుండారం, కల్లేపల్లి, వడ్లూరి, బేగంపేట గ్రామాల ప్రజలతో కాల్వల భూసేకరణపై బుధవారం చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, అంతగిరి రిజర్వాయరు నిర్మాణంలో భాగంగా పదో ప్యాకేజీ కెనాల్, డీ-7 డిస్ట్రిబ్యూటరీలో భాగంగా గుండారం గ్రామం మీదుగా 46 ఎకరాల మేర భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. తద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. ఈ విషయమై గుండారం గ్రామానికి చెందిన 40 మంది, కల్లేపల్లి, వడ్లూరి, బేగంపేట గ్రామాల భూనిర్వాసితుల అంగీకారంతో భూముల సేకరణకు ఒప్పించినట్లు పేర్కొన్నారు. చట్టాలకు లోబడి భూసేకరణ చేస్తున్నామని, కాలపరిమితిలోపు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 270 గ్రామాల్లో జలాశయాలకు భూసేకరణ చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 40 వేల ఎకరాల భూసేకరణ చేశామని, మరో 10,530 ఎకరాల సేకరించాల్సి ఉందన్నారు. తాను రైతు బిడ్డనని, రైతులను ఒప్పించి, మెప్పించి ఇష్టపూర్వకంగా సేకరణ చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. వారం రోజుల్లోపు పరిహారం చెక్కులు అందిస్తామన్నారు. బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వచ్ఛతకు ముందుకు రండి

- ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి



చెత్తబుట్ట, సంచిని ఇస్తున్న ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా... ప్రజలు తమంతటా తామే చైతన్యవంతులై పరిసరాలను బాగుజేసుకోవాలని ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక నాలుగో వార్డులోని పద్మశాలీ భవనంలో మహిళలకు చెత్తబుట్టలు, సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో జిల్లా కేంద్రం ఏర్పడిందని, అందుకు తగ్గట్టు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. గోదావరి నీటిని హైదరాబాద్‌కు తరలిస్తున్నందున మంజీరా జలాలను ఉమ్మడి మెదక్ జిల్లావాసులకు ఉపయోగపడేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రపంచ బ్యాంకు నిధులు రూ.50 కోట్లతో జలజాలం పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు, రూ.50 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టడం ద్వారా మెదక్ పట్టణానికి కళ వచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తోందని, మెదక్‌లో వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం మంజూరైందని తెలిపారు. పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని, తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటికి వచ్చే సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. చెత్తను ఆరుబయట పడేయకుండా, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా రానున్న తరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని అందజేయాలని ఉప సభాపతి సూచించారు. పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెదక్ బల్దియా పోటీ పడుతోందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వానికి రూ.25 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఈ సందర్భంగా మహిళలకు చెత్తబుట్టలు, సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటరమణ, సలాం, నర్సింలు, విజయలక్ష్మి, రాధ, చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, మెప్మా పీఆర్పీ సునీత, సీవోలు దేవపాల, సంధ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

రేగోడ్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకుడు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రేగోడ్‌లోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్యారారం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు రాయడం, చదవడం, చతుర్విధ ప్రక్రియలు, బోధన, అభ్యసన ప్రక్రియల తీరును పరిశీలించామని పేర్కొన్నారు.

పాత పింఛన్ విధానమే మేలు

సిద్దిపేట టౌన్: సీపీఎస్ రద్దును కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు నాగుల వేణు కోరారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ వద్ద గోడపత్రికలను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించి సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పాత పింఛను విధానాన్ని రద్దు చేయాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చన్న, ప్రతినిధులు వీరేశం, లింగారెడ్డి, నర్సింలు, బాబు, అనిల్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్

కాలమానిని ఆవిష్కరణ

కౌడిపల్లి: మండల వనరుల కేంద్రం వద్ద బుధవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ప్రచురించిన కాలమానిని ఆవిష్కరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కరుణశీల, మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభురెడ్డి, కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, మాధవరెడ్డి, సందీప్‌రెడ్డి, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

అంతా మురుగుమయం...

రోడ్ల పక్క నుంచే ఏరులై పారుతున్న మురుగు

నర్సాపూర్, న్యూస్‌టుడే

శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారుతోంది. ఆయా ప్రధాన రోడ్ల పక్క నుంచి మురుగు కాలువలు ఏరులై పారుతున్నాయి. వీటిని నిర్మించాల్సిన పంచాయతీ, ఆర్‌అండ్‌బీ శాఖలు ఎవరికి వారు తమ పరిధిలోకి రావంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. పారిశుద్ధ్యం లోపించి అంటు వ్యాధులు వ్యాపించక ముందే ఇరు శాఖలు తేరుకుని సమస్యకు పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

❖ పారిశుద్ధ్య లోపంతో సతమతం



మెదక్ మార్గంలో...

మూడు ప్రధాన మార్గాల్లో...

పట్టణం మీదుగా వెళ్తున్న మూడు ప్రధాన మార్గాల్లో ఈ దుస్థితి నెలకొంది. నర్సాపూర్-సంగారెడ్డి, నర్సాపూర్-తూప్రాన్, నర్సాపూర్-మెదక్ మార్గాల్లో మురుగు కాలువల నిర్మాణం లేక ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపైకి చేరుతుంది. నిత్యం రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మార్గాల్లో ప్రయాణం సాగిస్తుంటారు. ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతుంది. సాఫీగా వెళ్లకుండా కంపు కొడుతున్నాయి. ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయి. సంగారెడ్డి నుంచి పట్టణంలోకి ప్రవేశించే మార్గంలో తిరిదే కల్యాణ మండపం నుంచి సాయి డీలక్స్ థియేటర్ వరకు మురుగు కాలువ అధ్వానంగా తయారైంది.

పట్టించుకోని అధికారులు

రోడ్డు పక్కన ఉన్న కాలువల నిర్మాణం ఆ శాఖనే చేపట్టాలని అంటున్నారు. పట్టణం విస్తరిస్తుండగా ఈ మార్గంలో దారి పొడవునా ఇళ్లు, దుకాణాలు కొత్తగా నిర్మితమవుతున్నాయి. వాటి నుంచి మురుగు నీరు రోడ్ల పైకి వదిలేస్తున్నారు. కాలువ పక్కన ఉన్న హోటళ్లు, ఇతర దుకాణదారులు అనేక అవస్థలు పడుతున్నారు. దుర్వాసన, దోమలు భరించలేకున్నామని వాపోతున్నారు. మెదక్ మార్గంలో పాత థియేటర్ నుంచి మిల్లు వరకు మురుగు కాలువ అధ్వానంగా తయారైంది. చెత్తా చెదారం నిండిపోయింది. దీనిని కనీసం శుభ్రపర్చడం కూడా లేదు. వర్షం పడితే పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. తూప్రాన్ మార్గంలో కుంట సమీపంలోంచి లయన్స్ క్లబ్ వరకు మురుగు కాలువ నిర్మించాల్సి ఉంది. కాలువ నిర్మాణం చేపట్టక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్డు పైకి వచ్చి చేరుతుంది. తారు తొలగిపోయి లోతైన గోతులు ఏర్పడుతుండగా వాటిల్లో మురుగు నీరు చేరి ఒక్కోసారి ప్రయాణం సాగించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పట్టణంలో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణంపై దృష్టి పెడుతున్న పంచాయతీ ప్రధాన మార్గాల్లో మురుగు ఏరులై పారుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ ఏఈ రవీందర్‌రెడ్డి వద్ద ప్రస్తావించగా ఎక్కడ సమస్య ఉందో అక్కడ మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు చెప్పారు. సంగారెడ్డి మార్గంలో మురుగు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు.



సంగారెడ్డి మార్గంలో మురుగు కాలువ దుస్థితి..



తూప్రాన్ మార్గంలో ఏరులై పారుతూ...

అసంక్రమిక వ్యాధులపై అవగాహన



మాట్లాడుతున్న విజయనిర్మల

నర్సాపూర్: సంపూర్ణ ఆరోగ్యం అందరి హక్కుగా భావించాలని జిల్లా ఉపవైద్యాధికారిణి విజయనిర్మల అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండలస్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు అసంక్రమిక వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్యాన్సర్, మధుమేహం, బీపీ, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధుల నివారణ, నియంత్రణ గురించి అవగాహన కల్పించారు. ఉపవైద్యాధికారిణి మాట్లాడుతూ.. అసంక్రమిక వ్యాధులకు సంబంధించి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 35 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. గురువారం నర్సాపూర్ గ్రామపంచాయతీలో, పెద్దచింతకుంటలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఎంపీడీవో శ్రావణ్ కుమార్, రెడ్డిపల్లి ఆరోగ్య అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, సీహెచ్ఓ గోదావరి, ఆరోగ్య ప్రచారకర్త లక్ష్మణ్, ఎంపీహెచ్ఈవో రాజయ్య, నర్సాపూర్ సర్పంచి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్షను విజయవంతం చేయాలి

కొల్చారం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు సంఘం నాయకులు బుధవారం గోడపత్రికను ఆవిష్కరించారు. కొత్తగా తీసుకొచ్చిన పింఛన్ విధానం (సీపీఎస్‌ను) రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలనే ఉద్దేశంతో ధర్మదీక్ష చేపడుతున్నామన్నారు. కొత్త విధానం వల్ల లక్షల మంది ఉపాధ్యాయ ఉద్యోగులు ఆర్థిక దోపిడీకి గురవుతుందని ప్రభుత్వం ఉద్యోగులకు సామాజిక భద్రత లేకుండా చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి కోరారు.

నర్సాపూర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించడం అనేది ప్రభుత్వ బాధ్యత అని టీఎస్‌సీపీఎస్ఈయూ మండల శాఖ అధ్యక్షులు గణేశ్, ప్రధాన కార్యదర్శి కృష్ణలు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ బాధ్యతను తెలియజేయడానికే గజ్వేల్‌లో సీపీఎస్ ఆయుత ధర్మదీక్షను చేపడుతున్నట్లు చెప్పారు. దీనికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు.

స్వచ్ఛ భారత్‌తో పరిసరాలు పరిశుభ్రం

కౌడిపల్లి: మండల తహసీల్ కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో పరిసరాల్లో శ్రమదానం చేశారు. ముళ్ల పొదలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు నడుం బిగించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీశైలం ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ సహాయకులంతా ఈ కార్యక్రమం చేపట్టారు. మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

కొల్చారం: మండల పరిధిలోని తుక్కాపూర్ వద్ద అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం రాత్రి కొల్చారం పోలీస్ ఠాణాకు తరలించారు. ఎస్ఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం తుక్కాపూర్, పూతర గ్రామాల నుంచి రాత్రి పూట అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తుక్కాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం, జైపాల్‌లకు చెందిన ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

పశువులకు టీకాలు

జగ్గంపేట, చిలప్‌చెడ్: మండలం పరిధిలోని జగ్గంపేటలో బుధవారం పశువైద్యులు గ్రామంలోని పశువులన్నింటికి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు వీరారెడ్డి మాట్లాడుతూ.. ముందస్తు చర్యగా ప్రతి ఒక్కరూ పశువులకు టీకాలు ఇప్పించడం వల్ల రోగాల బారినపడి మృత్యువాత పడుతున్న పశువులను కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. రైతులు దశరథ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభించాలి

శివ్వంపేట, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఎంపీడీవో నవీన్‌కుమార్ ఆ విభాగ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలకేంద్రంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో చేసిన హరితహార పనులకు వేతనాలు రూ.30లక్షలు విడుదలయ్యాయన్నారు. వాటిని తపాల కార్యాలయాల్లో కూలీలకు పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో ఏపీవో పుణ్యాదాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నవీన్‌కుమార్

మంచి మార్గాన్ని ఎంచుకోవాలి

సోమక్కపేట, చిలప్‌చెడ్: విద్యార్థులు మంచి మార్గంలో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఎస్ఐ కలీముద్దీన్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని సోమక్కపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను పాటిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గ్రామ సర్పంచి లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

అరెస్టుకు నిరసనగా ధర్నా



ధర్నాలో పాల్గొన్న నాయకులు

హత్నూర: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ బుధవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, మాదిగ విద్యార్థి విభాగం(ఎంఈఎఫ్) నాయకులు ధర్నా చేశారు. కార్యాలయం ముఖ ద్వారం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ ప్రభావతికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గండగల్ల ప్రసాద్, రాజు, బుచ్చేంద్ర, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శివ్వంపేట, న్యూస్‌టుడే: స్థానిక వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో నమోదు చేసుకున్న వినియోగదారులకు 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్యాస్ సరఫరాలో సమస్యలు ఉంటే 08458-258777, 9908083334 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

గ్రామసభలకు ఆసక్తి చూపని ప్రజలు

కొల్చారం: మండలంలో వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ప్రతిసారి గ్రామసభలు నిర్వహించడం సమస్యలు చర్చించడం మళ్లీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉండటంతో ఎవరూ పట్టించు కోవడం లేదు. బుధవారం సంగాయిపేట, వరిగుంతం, మండల కేంద్రం కొల్చారంలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు అంతంత మాత్రంగానే పాల్గొన్నారు.

నివాస గుడిసె దగ్ధం



కాలిపోయిన గుడిసె ముందు బాధితురాలు

మహ్మద్‌నగర్, కౌడిపల్లి: మండల పరిధిలోని మహ్మద్‌నగర్ గ్రామ పంచాయతీ సోంలా తండాలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నివాస గుడిసె దగ్ధం కావడంతో రూ.50 వేల మేర ఆస్తి నష్టం సంభవించింది. తండాకు చెందిన గుగులోత్ మారోని నివాస గుడిసెకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న ధాన్యం, బట్టలు, వంట సామగ్రి, బీరువా కాలి బూడిదైనట్లుగా బాధితురాలు తెలిపారు. ప్రమాద విషయమై మండల ఆర్ఐ మదన్‌మోహన్, గ్రామ రెవెన్యూ అధికారి జగన్‌లు బుధవారం వెళ్లి పంచనామా నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలైన మారోని విజ్ఞప్తి చేశారు.

సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయం

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాయులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి స్త్రీల అభ్యున్నతికి పాటుపడుతూ, ప్రత్యేక పాఠశాలలు స్థాపించి, వివక్షత లేకుండా అందరిని సమానంగా చూసేలా రిజర్వేషన్‌ను కల్పించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గ్రామ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, భాజపా మండల ఉపాధ్యక్షుడు మొగులయ్య, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రుక్మిణి, సత్యవతి, రవి తదితరులు పాల్గొన్నారు.

0 మండల వనరుల కేంద్రం వద్ద బుధవారం తొలి



నర్సాపూర్‌లో...



కౌడిపల్లిలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆమె పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు చిలుముల పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కరుణశీల, మండల విద్యాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభురెడ్డి, రవీందర్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్, శివ్వంపేట: శివ్వంపేటలో పలు పాఠశాలలో దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రత్నాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె పటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి పద్మజ, రాణి, సుజాత, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్‌లో...

నర్సాపూర్ రూరల్: మహిళల చదువు కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు అన్నారు. నర్సాపూర్ పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదల చదువు కోసం ఆమె ఎంతో కృషి చేశారని అన్నారు. నేటి సమాజం వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్, శ్రీనివాస్‌రావు, గణేశ్, రాజు, మహిళా ఉపాధ్యాయులు మాధవి తదితరులు ఉన్నారు.

సీఎం వస్తే సమస్యలన్నీ పరిష్కారం: ఎమ్మెల్యే



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వెల్దుర్తి: ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పనుల సమీక్ష కోసం నర్సాపూర్ రానున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి, ధర్మారం గ్రామాలను సందర్శించిన ఆయన కుకునూర్ వద్ద విలేకరులతో మాట్లాడారు... కేసీఆర్ నర్సాపూర్‌కు వస్తే రోడ్ల పటిష్టత, సీసీ రోడ్ల నిర్మాణం, రెండు పడకల గదుల ఇళ్లు మంజూరు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతాయని అన్నారు. దేశంలో ఎక్కడ కూడా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన దాఖలాలు లేవని తెలంగాణ రాష్ట్రంను చూసి దేశ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మదన్‌రెడ్డి చెప్పారు. ఉగాది పర్వదినం నాటికి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందని అన్నారు. అనంతరం ఇటీవల ధర్మారం గ్రామ ఉప సర్పంచి మల్లారెడ్డి తండ్రి మాణిక్యరెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. తెరాస జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శేకర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో ముందుండాలి

కౌడిపల్లి: అభివృద్ధి పనుల్లో ముందుండాలని మండల పరిషత్ అధ్యక్షురాలు చిలుముల పద్మ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కరుణశీలతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారానే గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. కరుణశీల మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యాలయ సూపరింటెండెంట్ ఆనంద్, ఏపీవోలు అంజిరెడ్డి, శ్యాంకుమార్, ఈసీ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నాగ్సాన్‌పల్లి, కౌడిపల్లి: మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ నాగ్సాన్‌పల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన హనుమాన్ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో హోమంతోపాటు చందనాలంకరణ చేశారు. విగ్రహాన్ని ప్రతిష్ఠించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా పురోహితులైన ఉమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లమయ్య, ఉపసర్పంచి శేఖర్, గ్రామ పెద్దలు నరహరి, విఠల్, భిక్షపతి, లింగం, గ్రామస్థులు పాల్గొన్నారు.



నాగ్సాన్‌పల్లి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

గొల్లపల్లిలో రథోత్సవం

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీకేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు గత మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. చివరి రోజు రథోత్సవం కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ముగిశాయి. రథం ముందు బ్యాండ్ మేళాలు, డీజే చప్పుళ్ల మధ్య గ్రామస్థులు బతుకమ్మ ఆడారు. యువకులు, యువతులు నృత్యాలు చేస్తూ ఆలయం చుట్టూ తిప్పారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

గంగాయిపల్లిలో ఉర్సు ఉత్సవాలు

గంగాయిపల్లి, శివ్వంపేట, న్యూస్‌టుడే: మండలంలోని గంగాయిపల్లిలో ఫాజిల్‌నగర్ దర్గాలో 36వ వార్షికోత్సవ (ఉర్సు) ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు నసిరొద్దీన్, నర్సింలు, షిస్తి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా దర్గాను దీపాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గురువులు, భక్తులు హాజరయ్యారు. నేడు వేదాంత హారతి, ఖురాన్ పఠనం ఉంటాయన్నారు.

దళితులపై దాడులను ఖండించాలి

నర్సాపూర్: కౌడిపల్లి మండలం తిమ్మాపూర్‌లో దళితులపై జరిగిన దౌర్జన్యాన్ని అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు శాంతికుమార్, ఆయా సంఘాల నాయకులు వెంకటయ్య, పెంటయ్య, రాములు, పోచయ్యలు తీవ్రంగా ఖండించారు. బుధవారం వారు నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితులకు ప్రభుత్వం ఒక వైపు మూడు ఎకరాల భూమిని ఇస్తుండగా, తిమ్మాపూర్‌లో మాత్రం దళితుల భూమిని కొందరు లాగేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. పట్టా ఉన్నా దౌర్జన్యానికి దిగడాన్ని ఖండించారు.

హత్నూర: దళితులపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ కె.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహారాష్ట్రలోని కోరేగావ్‌లో దళితులపై దాడి చేసిన నిందితుల దిష్టి బొమ్మను బుధవారం మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో తెలంగాణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని దుయ్యబట్టారు. రవి, కిషన్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న తలుపు

ఈనాడు కథనానికి స్పందన



కొత్తగా ఏర్పాటు చేసిన తలుపు

నర్సాపూర్: ఆ 'వేదన' చలికి చన్నీటికి వణికిపోతున్నాం... వసతి గృహం విద్యార్థుల రోదన శీర్షికన ఈనాడులో ఆదివారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. నర్సాపూర్‌లోని బీసీ బాలుర వసతి గృహంలో ధ్వంసమైన తలుపులను తొలగించారు. కొత్త వాటిని బిగించారు. తలుపులు ధ్వంసమై విద్యార్థులు చలికి వణుకుతున్నారని ఈనాడు వెలుగులోకి తీసుకు వచ్చింది. దీంతో ఆ వెంటనే స్పందించిన పీఆర్ అధికారులు తగిన చర్యలు తీసుకున్నారని సంక్షేమ అధికారి నర్సింలు 'న్యూస్‌టుడే' కు తెలిపారు.

ఆధార్ నిబంధనతో ఇబ్బందులు

నర్సాపూర్: విద్యార్థులకు ఆధార్ తప్పనిసరని పేర్కొనడంతో తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెరాస రాష్ట్ర నాయకులు హబీబ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్సాపూర్‌లోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఆధార్ అందజేయాలని లేకుంటే టీసీలు ఇచ్చేసి పంపిస్తామని అంటున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఆధార్ అందజేయడానికి కొంత గడువు ఇవ్వాలని అకస్మాత్తుగా అడిగితే ఎక్కడి నుంచి తెచ్చిస్తారని ప్రశ్నించారు.

రికార్డులను సరిగ్గా నిర్వహించాలి

కొల్చారం: పాఠశాలలో రికార్డులను సరిగ్గా నిర్వహించాలని ఎంఈవో నీలకంఠం అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. త్రీఆర్స్ ప్రకారం 60 రోజుల అనంతరం నిర్వహించిన పోస్ట్ పరీక్షలను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జెడ్పీహెచ్‌ఎస్ పోతంశెట్టిపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వారానికి మూడు గుడ్లు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఇకపై మండలంలో ఎక్కడా కూడా అధికారుల అనుమతి లేనిదే విద్యార్థులకు పండ్లు ఇవ్వరాదని తెలిపారు.



కొల్చారంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

పాఠశాలలో త్రీఆర్‌పై పరిశీలన

శివ్వంపేట, న్యూస్‌టుడే: గతేడాది ఆగస్టు 1 నుంచి నవంబర్ 31 వరకు తెలుగు, ఇంగ్లీష్ గణితం విషయాలపై నిర్వహించిన త్రీఆర్ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బుధవారం శివ్వంపేట ఉన్నత, హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించింది. ఈ మూడు విషయాల్లో వెనకబడిన విద్యార్థులకు నిర్వహించిన త్రీఆర్ కార్యక్రమ తొలి, అంత్య పరీక్షల రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించి ఫలితాలపై వారు అధ్యయనం చేశారు. ఆయా పాఠశాలల సిబ్బంది కార్యక్రమ అమలుపై బృంద సభ్యులకు వివరించగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిశీలకులు కమల్‌సింగ్, నర్సింహారావు కార్యక్రమ పరిశీలనలో పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న మెదక్ జిల్లా పాలనాధికారి భారతి హొళికెరిని బుధవారం కౌడిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు చిలుముల పద్మ ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన మెదక్‌కు వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువా, పూలమాలతో సత్కరించారు. – కౌడిపల్లి, న్యూస్‌టుడే